# వైద్యుల పరిరక్షణ బాధ్యత ప్రజలదే.

-మాతా శిశు కేంద్ర సూపరింటెండెంట్ సుమన్ రావు

**సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో జాతీయ వైద్య దినోత్సవం వేడుకలు.**

**జగిత్యాల** : వైద్యుల పరిరక్షణ బాధ్యత ప్రజలదేనని,ప్రాణాలు పణంగా పెట్టి రోగులకు సేవలంధిస్తున్నామని మాతా శిశు కేంద్ర జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ సుమన్ మోహన్ రావు అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు కేంద్ర సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రిలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ,ఆర్.ఎం. పి.,పి.ఎం. పి.శాఖ ల ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందిస్తున్న మాతా శిశు కేంద్ర,మెడికల్ కాలేజీ,ఐ.ఎం.ఎ.అసోసియేషన్ డాక్టర్లను సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఆర్. ఎం.పి.రాష్ట్ర అధ్యక్షుడు రాజా గోపాల్ చారి లు ఘనంగా


ప్రభాత సూర్య PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

వేల రూ.5/ - పేజీలు : 8 బుధవారం 2 జూలై 2025 సంపుటి: 01, సంచిక : 55



విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య

www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## సుప్రీంలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు

- ప్రత్యక్ష నియామకాలు, పదోన్నతుల్లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లు కల్పిస్తూ సర్క్యులర్ జారీ
- జూన్ 23 నుంచే రిజర్వేషన్ విధానం అమల్లోకి వచ్చినట్లు వెల్లడి
- ప్రభుత్వ సంస్థలు, వివిధ హైకోర్టుల్లో రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి



## పక్షులకూ భూతాపం సెగలు

- 500కు పైగా పక్షి జాతులకు పొంచి ఉన్న ప్రమాదం
- వచ్చే వందేళ్లలో మరెన్నో కనుమరుగు
- కఠోర వాస్తవాలను వెల్లడించిన అధ్యయనం

# ఎన్నడూ ఎరుగని ఘోరం



- సిగాచి పరిశ్రమ ప్రమాదంపై సీఎం రేవంత్‌రెడ్డి
- ఇన్ని ప్రాణాలు పోవడం ఉమ్మడి రాష్ట్రంలో సైతం జరగలేదు
- మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున నష్టపరిహారం ఇప్పించాలి
- తీవ్రంగా గాయపడిన వారికి రూ.10 లక్షలు..స్వల్పంగా గాయపడిన వారికి రూ.5 లక్షలు
- ఈ మేరకు కంపెనీ యాజమాన్యంతో మాట్లాడాలని మంత్రులు, అధికారులను ఆదేశించానన్న సీఎం
- ఘటనకు బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకుంటామని వెల్లడి
- క్షతగాత్రులకు పరిశ్రమ యాజమాన్యంతో కలిసి పూర్తిస్థాయి వైద్య చికిత్సకు హామీ

**సూర్య న్యూస్ హైదరాబాద్**

'ఇది అత్యంత విషాదకరమైన దుర్ఘటన. ఇన్ని ప్రాణాలను బలిగొన్న ప్రమాదం రాష్ట్రంలో కానీ ఉమ్మడి రాష్ట్రంలో కానీ ఇప్పటివరకు జరగలేదు. పేలుడు సంభవించిన సమయంలో 143 మంది పరిశ్రమలో ఉన్నారు. 58 మందిని అధికారులు గుర్తించారు.. మిగిలిన వారిని గుర్తించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శిథిలాల కింద చిక్కుకున్నా రా?, ఎక్కడైనా చికిత్స పొందుతున్నారా? భయంతో ఎక్కడైనా ఉన్నారా? ఇవన్నీ తెలియాలి. ఈ ఘటనలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి రూ.కోటి నష్టపరిహారం ఇప్పించాలని మంత్రులు, అధికారులను ఆదేశించా. అలాగే తీవ్రంగా గాయపడిన వారికి రూ.10 లక్షలు, స్వల్పంగా గాయపడినవారికి రూ.5 లక్షలు ఇప్పించాలని సూచించా..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలో సోమవారం భారీ పేలుడు సంభవించిన సిగాచి పరిశ్రమను మంగళవారం ఉదయం మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్‌పర్సన్ - మిగతా2లో

## డబ్బులు వచ్చిపడుతున్నాయ్!



- రెమిటెన్స్‌ల్లో ప్రపంచంలో.. భారత్ నం.1
- 2024-25లో రూ.11.6 లక్షల కోట్ల వరద
- దేశంలో ఇప్పటివరకు ఈ మొత్తమే రికార్డు
- రాష్ట్రాల్లో టాప్-4లో తెలంగాణ, 6లో ఆంధ్రప్రదేశ్



## రేషన్ పోర్టబిలిటీకి మంచి ఆదరణ

- 3 జిల్లాల్లో 100 శాతానికిపైగా 'రేషన్ పోర్టబిలిటీ'
- రాష్ట్రంలో సన్నబియ్యం 3 నెలల కోటా రికార్డుస్థాయిలో 94.62% పంపిణీ
- అత్యధిక పోర్టబిలిటీ మేడ్చల్‌లో 116.52 శాతం

**సూర్య న్యూస్ హైదరాబాద్**

దేశంలో ఎక్కడ రేషన్‌కార్డు ఉన్నా.. నివసించే ప్రాంతంలో సరకులు తీసుకునే అవకాశం కల్పిస్తున్న 'రేషన్ పోర్టబిలిటీ'కి మంచి ఆదరణ లభిస్తోంది. జూన్ నెల బియ్యం పంపిణీలో ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఈ పోర్టబిలిటీ 104-116 శాతం నమోదైంది. అంటే ఆయా జిల్లాల్లో ఉన్న రేషన్‌కార్డుల సంఖ్యతో పోలిస్తే ఎక్కువమంది లబ్ధిదారులు బియ్యం తీసుకున్నారు. మరోవైపు మూడు నెలలకు కలిపి రేషన్ సరఫరా నేపథ్యంలో జూన్‌లో రికార్డు స్థాయిలో బియ్యం పంపిణీ జరిగింది. 2024లో బియ్యం పంపిణీ సగటు 89 శాతం కాగా, 2025 జూన్‌లో అది 94.62 శాతంగా - మిగతా2లో

## గోదావరి-బనకచర్ల రాచపుండు రాజేసింది కేసీఆరే

- చచ్చిన పాము లాంటి బీఆర్‌ఎస్‌ను లేపేందుకే ఈ వివాదం
- అబద్ధాలనే నమ్ముకున్న కేసీఆర్ కుటుంబం
- తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టింది వారే
- జలవివాదాలపై కేంద్రం పెద్దన్నలా ఉండాలి
- రాష్ట్రాల మధ్య వివాదాలు తేల్చకుండా..
- జుట్లు పట్టుకొని ఆడించాలనుకుంటోంది
- కిషన్‌రెడ్డి తీరు అనుమానం కలిగిస్తోంది
- ప్రభుత్వాన్ని బద్‌నాం చేసే కుట్ర
- దుష్ప్రచారాన్ని గ్రామగ్రామానా వివరించాలి
- రాష్ట్ర హక్కులను కాపాడటమే లక్ష్యం కావాలి



**సూర్య న్యూస్ హైదరాబాద్**

బీఆర్‌ఎస్ చచ్చిన పాము అని, ఆ పామును బతికించేందుకు గోదావరి-బనకచర్ల వివాదాన్ని వాడుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నీళ్ల సెంటిమెంటే పార్టీని బతికిస్తుందను కుంటున్నారని, అందుకోసం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను భూతాలుగా చిత్రీకరించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. "క్షుద్రపూజలు చేసే ఫామ్‌హౌస్ నాయకుడికి ఈరోజు ఇదొక్కటే జీవనాధారంగా మారింది. అందుకే ప్రభుత్వాన్ని బద్‌నాం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. అబద్ధాలతో బతికే బీఆర్‌ఎస్ 2023లో అధికారం - మిగతా2లో




## అధికారమే లక్ష్యంగా పనిచేయాలి

- తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడిగా రామచందర్‌రావు ఏకగ్రీవ ఎన్నిక
- గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేయడమే తన లక్ష్యమని ప్రకటన
- తాను సౌమ్యుడిని కాదని, ప్రజా పోరాటాల్లో 14 సార్లు జైలుకు వెళ్లా
- కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీ నడుపుతోందని తీవ్ర విమర్శ
- పార్టీలో కొత్త, పాత తేడాల్లేవని, అందరూ కలిసి పనిచేయాలని పిలుపు
- అధికారమే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం

## గురుకులాల్లో పర్యటనలపై క్యాలెండర్ రూపొందించాలి



- మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలను పర్యటనకు ఆహ్వానించాలి
- వైద్యులు ఖరారు చేసిన మెనూను హాస్టళ్లు, గురుకులాల్లో కనిపించేలా బ్యానర్లు పెట్టాలి
- వసతిగృహాల్లో దోమతెరలను ఏర్పాటు చేయాలి



## 40 దాటిన మృతుల సంఖ్య!

- పాశమైలారం ఘటనలో 40 దాటిన మృతుల సంఖ్య!
- సిగాచి పరిశ్రమలో రెండోరోజూ కొనసాగిన సహాయక చర్యలు
- శిథిలాలు తొలగించే కొద్దీ బయట పడుతున్న మృతదేహాలు

# ఎన్నడూ ఎరుగని ఘోరం



-మొదటిపేజీ తరువాయి

నిర్మల జగ్గారెడ్డిలతో కలిసి సీఎం సందర్శించారు. అక్కడి పరిస్థితిని పరిశీలించారు.

**పూర్తిస్థాయి నివేదికకు ఆదేశం**

ప్రమాదం జరగడానికి కారణాలేంటి?, నివారణ చర్యలకు ఎలాంటి అవకాశం ఉండింది?, ప్రమాదం తర్వాత తక్షణ సహాయక చర్యలు ఎలా ఉన్నాయి?, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి అందుతున్న వైద్య సహాయం తదితర అంశాలపై రేవంత్ ఆరా తీశారు. అక్కడే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు (మంగళవారం ఉదయానికి) 36 మంది మరణించినట్లు తెలిసిందన్నారు. ప్రమాదంలో గాయపడిన వారందరికీ పూర్తి వైద్య సదుపాయాన్ని పరిశ్రమ యజమాన్యంతో కలిసి ప్రభుత్వం అందిస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ఈ దుర్ఘటనకు బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నివారించేందుకు ఉన్నతస్థాయి అధికారుల బృందాన్ని నియమిస్తున్నామని, వారిచ్చే నివేదిక ఆధారంగా స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్తామని తెలిపారు. పరిశ్రమల్లో ఎప్పటికప్పుడు నిర్వహించాల్సిన తనిఖీలను చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్‌ను ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పరిశ్రమలకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చేలా నివేదిక ఉండాలని సూచించారు.

**పరిశ్రమ యాజమాన్యం ఎక్కడ?**

పేలుడు సంభవించి 24 గంటలైనా పరిశ్రమ యాజమాన్యం రాకపోవడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస బాధ్యత లేకుండా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వంతో చర్చలకు, కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం, క్షతగాత్రులకు వైద్య సదుపాయం అందించడానికి ఎవరైనా ఆథరైజ్డ్ పర్సన్ (అృదీకృత వ్యక్తి) ఉన్నారా? అని ప్రశ్నించారు. కార్మికులకు నష్టపరిహారానికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని పరిశ్రమ అధికారి జాకబ్‌ను ప్రశ్నించారు. పరిశ్రమ యాజమాన్యం మానవతా దృక్పథంతో నష్టపరిహారం ఇవ్వాలని సీఎం అన్నారు. దీనిపై మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, అధికారులతో చర్చించాలని సూచించారు. ప్రమాద సమయంలో ప్రభుత్వంలోని వివిధ విభాగాలతో సమన్వయం చేసుకోవడానికి ఎవరైనా అధికారి ఉన్నారా అని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను ఆరా తీశారు. ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని సూచించారు.

**సీఎస్ నేతృత్వంలో కమిటీ**

ఈ ఘటనపై నిపుణుల కమిటీ వేయాలని సీఎం ఆదేశించారు. రసాయన పరిశ్రమల్లో తనిఖీలు నిర్వహించాలని, వాటిల్లోని లోపాలను గుర్తించాలని చెప్పారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన.. ప్రకృతి విపత్తుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి, ఫైర్ సర్వీసెస్ అడిషనల్ డీజీలతో కమిటీ వేస్తున్నట్లు చెప్పారు. 'బాయిలర్స్ డైరెక్టర్, డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ గతంలో పరిశ్రమల్లో తనిఖీలు చేసినప్పుడు ఏమైనా లోపాలు గుర్తించారా? గుర్తించిన వాటిని సరిచేసుకోవాలని పరిశ్రమ యాజమాన్యానికి చెప్పారా?' అని సీఎం ఈ సందర్భంగా అధికారులను ప్రశ్నించారు. సిగాచి పరిశ్రమలో కొన్ని లోపాలను గుర్తించామని, వాటిని సరిచేసుకోవాలని కూడా సూచించామని అధికారులు వివరించారు. దీంతో మీ సూచనలు అమలు చేశారా లేదా అనేది పర్యవేక్షించారా? అని అధికారులను తిరిగి సీఎం నిలదీశారు.

**మృతుల పిల్లల చదువు ప్రభుత్వం బాధ్యత**

ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. సహాయక చర్యల కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని చెప్పారు. చనిపోయిన కార్మికుని కుటుంబాలకు తక్షణ సాయంగా లక్ష రూపాయలు, గాయపడిన వారికి రూ. 50 వేలు అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. మరణించిన వారి పిల్లలకు పూర్తి విద్యనందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో వారికి ప్రవేశాలు కల్పించే అంశం పరిశీలించాలని అధికారులకు సూచించారు.

## గురుకులాల్లో పర్యటనలపై క్యాలెండర్ రూపొందించాలి



హైదరాబాద్

సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో పర్యటన, సమీక్షలపై క్యాలెండర్‌ను రూపొందించాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మంగళవారం సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి సంక్షేమ శాఖల అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. "వసతి గృహాలు, గురుకులాల్లో ఏ అధికారి ఎప్పుడు పర్యటించారు, పరిశీలించిన అంశాలు తదితర వివరాలపై ఎప్పటికప్పుడు నివేదిక తయారు చేయాలి. మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలను పర్యటనకు ఆహ్వానించాలి. వైద్యులు ఖరారు చేసిన మెనూను హాస్టళ్లు, గురుకులాల్లో కనిపించేలా బ్యానర్లు పెట్టాలి. వసతిగృహాల్లో దోమతెరలను ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు అనారోగ్య సమస్యలు వస్తే ఆన్‌లైన్‌లో ఉచితంగా వైద్య సేవలు అందించడానికి కార్పొరేట్ ఆసుపత్రులు సిద్ధంగా ఉన్నాయి. రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలపై సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేసి విద్యుత్ అవసరాలు తీర్చే విధంగా ప్రణాళికలు రూపొందించాలి" అని ఉప ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాల్లో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి పుస్తకాలు, ఏకరూప దుస్తులు, షూ అందించాలని సంబంధిత శాఖ అధికారులను భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రజాభవన్‌లో మంగళవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 'గురుకులాల్లో చివరి విద్యార్థి వరకు అన్ని వస్తువులు అందాలి. ఒక్కో సొసైటీ కార్యదర్శి పరిధిలో ఎన్ని పాఠశాలలు, గురుకులాలు ఉన్నాయి? ఎంత మంది విద్యార్థులకు పుస్తకాలు, ఏకరూప దుస్తులు, షూ అందించారు? తదితర వివరాలను లిఖితపూర్వకంగా బుధవారం అందించాలి' అని పేర్కొన్నారు.

**విద్యుత్ సిబ్బందికి ప్రత్యేక డ్రెస్‌కోడ్ ఉండాలి..**

విద్యుత్ సిబ్బంది కోసం ప్రత్యేక డ్రెస్‌కోడ్‌ను ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. డిస్కం రూపొందించిన డ్రెస్‌లను ఆయన ప్రజాభవన్‌లో పరిశీలించి పలు సూచనలు చేశారు. "మెరుగైన సేవలకుగానూ దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం) ఐఎస్‌వో 9000 సర్టిఫికెట్ పొందడం అభినందనీయం. విద్యుత్ సరఫరాలో ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి. సౌర విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు సంబంధించిన సమగ్ర ప్రణాళికను త్వరలో అందుబాటులోకి తీసుకువస్తాం" అని తెలిపారు. సమావేశంలో విద్యుత్ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిత్తల్, దక్షిణ డిస్కం సీఎండీ ముషారఫ్ పాల్గొన్నారు.

# గోదావరి-బనకచర్ల రాచపుండు రాజేసింది కేసీఆరే

-మొదటిపేజీ తరువాయి

కోల్పోయింది. 2024లో డిపాజిట్లు కోల్పోయింది. 2025 ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులు కూడా దొరకలేదు. ఇది ఆ పార్టీ రాజకీయ పరిస్థితి. దీంతో నదుల పునరుజ్జీవం పేరుతో బీఆర్‌ఎస్ పునరుజ్జీవం కోసం తాపత్రయ పడుతున్నారు" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. మంగళవారం.. గోదావరి–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. జలవివాదాలపై పెద్దన్న పాత్ర పోషించాల్సిన కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. వివాదం పరిష్కారమైతే తెలుగు రాష్ట్రాలు తమ వద్దకు రావని, పంచాయితీ ఇలాగే కొనసాగితే ఇద్దరి జుట్లు పట్టుకొని ఆడించవచ్చనేదే కేంద్ర ప్రభుత్వ విధానమని అన్నారు. నీటి కేటాయింపులు, హక్కులు కాపాడుకోవడానికి కేంద్రంపై నిరంతరం ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

11 ఏళ్లుగా బీజేపీ నిర్లక్ష్యం..

"నీటి కేటాయింపులపై 11 ఏళ్లుగా బీజేపీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. నేడు పరోక్షంగా బీఆర్‌ఎసను బతికించడానికి ప్రయత్నిస్తోంది. దీని వెనుక ప్రధాన పాత్ర కిషన్‌రెడ్డిదే. ఆయన మాట్లాడే ప్రతి మాట కేటీఆర్ ఇంటినుంచి వచ్చే ప్రెస్‌నోట్‌తోనే మాట్లాడతారు. దీనిపై అధికారికంగా ఆరోపణలుచేస్తున్నా. సీఎంగా మీ(కిషన్‌రెడ్డి) ఇంటికొచ్చి కలిశాను. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కూడా కలిశారు. కలిసినప్పుడు కాగితాలు తీసుకొని.. మేం లేనప్పుడు కేంద్రమంత్రులను కిషన్‌రెడ్డి కలిసి వస్తారు. కేంద్ర జలశక్తి శాఖ మంత్రిని కలవ డానికి మేము వెళుతున్నామని చెబితే.. ఢిల్లీలో సమావేశం ఉందని ముందే వెళ్లి ఆ మంత్రిని కలిశారు" అని సీఎం రేవంత్ ఆరోపించారు. కిషన్‌రెడ్డి రహస్యంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. తాము మెట్రో కోసం వెళ్లినప్పుడు కూడా ముందే వెళ్లి కేంద్ర మంత్రిని కలిశారని, కిషన్‌రెడ్డి తీరు అనుమానం కలిగిస్తోందని అన్నారు. ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చింది రాష్ట్ర హక్కులను కాలరాయడానికి కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సాంకేతిక వివరాలు, న్యాయపరమైన అంశాలు, రాజకీయ పరమైన విధానంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై, కిషన్‌రెడ్డి వ్యవహార శైలిపై కాంగ్రెస్ నేతలు గ్రామగ్రామాన మాట్లాడాలన్నారు.

**కృష్ణా, గోదావరి జలాలు తాకట్టు..**

ప్రత్యేక రాష్ట్రంలో పదేళ్లలో ప్రాజెక్టులు కట్టకుండా కృష్ణా, గోదావరి జలాలను తాకట్టు పెట్టారని సీఎం రేవంత్ ఆరోపించారు. "3 వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయంటూ రాచపుండు పెట్టిందే కేసీఆర్. మనం మెదలకుండా ఉంటే.. నిజం గడప దాటేలోపు అబద్ధం ఊరంతా తిరిగి వస్తుంది. ఈ అబద్ధాలను ఎండగట్టాలి. చంద్రశేఖర్‌రావు, హరీశ్‌రావుతోపాటు ఆ కుటుంబమంతా అబద్ధాలనే నమ్ముకున్నారు. అబద్ధాలు చెప్పి బతకడం నేర్చుకున్నారు. ఇన్ని ఆరోపణలు చేస్తున్నారు కదా.. దీనిపై ప్రత్యేక శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేద్దాం. ఒకరోజు కృష్ణా, ఒక రోజు గోదావరి జలాలపై చర్చకు రండి. మీరు ప్రత్యేక సమావేశాల కోసం స్పీకర్‌కు లేఖరాస్తే.. మేము కూడా లేఖ రాస్తాం. గత పదేళ్లలో ఒక్కో జీవో, పేపర్ చదివి వినిపిద్దాం" అని సీఎం అన్నారు. గోదావరి–బనచకర్లకు పర్యావరణ అనుమతిని తిరస్కరించడం కామాయే తప్పు..



ఫుల్‌స్టాప్ కాదని చెప్పారు. "వాళ్లు లేవనెత్తిన అనుమానాలను నివృత్తి చేసి, మళ్లీ పర్యావరణ మంత్రిత్వశాఖకు ఇస్తారు. ఎందుకంటే మోదీ మనుగడ చంద్రబాబు మీద ఉంది. చంద్రబాబు మనుగడ గోదావరి బనకచర్లపై ఉంది. ఇదంతా నదుల అనుసంధానం లెక్కనే. ఇందులో రాజకీయ అనుసంధానం ఉంది" అని రేవంత్ వివరించారు. తెలంగాణలో కడుతున్న ప్రాజెక్టులకు కూడా కేటాయించిన నీటిని పక్కాగా రాసుకుంటేనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఇది ఒక్కరోజులోతేలే అంశం కాదని, దీనిని లేవనెత్తాలని, తెలంగాణకు కేసీఆర్ ఏ విధంగా ద్రోహం చేశారో చెప్పాలని అన్నారు. "మన ఉద్దేశాలు, మన ఆలోచనలు కేసీఆర్‌ను తప్పుబట్టాలని కాదు. కేసీఆర్ శాశ్వతం కాదు.. ఆయన సృష్టించిన సమస్యలు కూడా శాశ్వతం కాదు. ప్రాజెక్టులకు నీటి కేటాయింపులే శాశ్వతం. మన హక్కులే శాశ్వతం. కేసీఆర్‌తో పంచాయితీ పెట్టుకునే కంటే... మన హక్కుల కోసం పోరాడటమే లక్ష్యం కావాలి" అని దిశానిర్దేశం చేశారు.

**నికర జలాల ప్రాజెక్టులను ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?**

ఎగువనఉన్న తెలంగాణ వదిలితేనే నీళ్లు వస్తాయని ఏపీ అంటోందని, అలాంటప్పుడు ఎగువ ప్రాంతంలో నికర జలాలపై ప్రాజెక్టులను కడుతుంటే కింద ఉన్నవారు ఎందుకు అభ్యంతరాలు చెబుతున్నారని రేవంత్ ప్రశ్నించారు. "మీరు బ్లాంకెట్‌గా 45 టీఎంసీలు మాకు ఇవ్వాల్సిందే. మైనర్ ఇరిగేషన్‌లో 90 టీఎంసీలకుగాను 45 టీఎంసీలను పొదుపు చేసి, ఆ నీటిని పాలమూరుకు కేటాయించుకున్నాం. దీనికి మీరు అంగీకరించి నిరభ్యంతర పత్రం ఇస్తే పాలమూరు–రంగారెడ్డికి అనుమతులు తెచ్చుకొని లోన్లు తెచ్చుకొని ప్రాజెక్టులు కట్టుకుంటాం. నికర జలాల కేటాయింపులతో ఉన్న ప్రాజెక్టులకు అభ్యంతరం తెలుపుతూ... మూడో పంటకు నీళ్లివ్వడానికి వరద జలాలను తీసుకె ళ్లడానికి తాపయత్రం పడుతున్నారు. మాకు ఒక్క పంటకు కూడా నీళ్లు లేవు. మాకు తాగునీటికి సమస్యలున్నాయి. మీరు ముందుకొచ్చి సహకరించాలి కదా! ఈ సమస్య చర్చల ద్వారానే పరిష్కారమవుతుంది" అని సీఎం రేవంత్ అన్నారు.

**కిషన్‌రెడ్డిది దింపుడు కల్లం ఆశ..**

నీటి కేటాయింపుల బాధ్యతను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎందుకు తీసుకోరని సీఎం ప్రశ్నించారు. "సీఆర్ పాటిల్‌కు ఉన్న హెూదానే కిషన్‌రెడ్డికి ఉంది. నీటి కేటాయింపులపై మాట్లాడాలని అధికారులను కిషన్‌రెడ్డి దగ్గరికి పంపించాం. ఏపీకి చెందిన కేంద్రమంత్రులు ప్రతి మంత్రి దగ్గరకి పోతున్నరు. తెలంగాణకు చెందిన కిషన్‌రెడ్డికి ఎందుకు పట్టింపులేదు? ఈ వివాదాన్ని పెంచి పోషిస్తే.. మళ్లీ బీఆర్‌ఎస్ బతుకుతుందని, అప్పుడు రాజకీయంగా తమకు ప్రయోజనం ఉంటుందని, తద్వారా కాంగ్రెసను మార్జినలైజ్ చేయవచ్చనేది వీరి (బీజేపీ) విధానం. రాజకీయ మనుగడ కోసమే వారి తాపత్రయం. అంతరించిపోతున్న బీఆర్‌ఎసను పునరుజ్జీవింపజేయడానికి జరుగుతున్న ప్రయత్నం ఇది. దింపుడు కల్లం ఆశతో నదీ జలాలను అడ్డంపెట్టుకొని.. దీన్ని వివాదంగా చేసి, మన మీద బురద జల్లి, దోషులుగా నిలబట్టి రాజకీయ లబ్ధి పొందాలని అనుకుంటున్నరు. ఈ విషయాలన్నీ ప్రజలకు వివరించాలి" అని సీఎం సూచించారు.

**రాంచందర్‌రావుకు శుభాకాంక్షలు.. ప్రధాని వద్దకు తీసుకెళ్లాలి**

"బీజేపీ నూతన అధ్యక్షుడు రాంచందర్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతూనే గోదావరి నది జలాల సమస్యను ప్రధానమంత్రి దగ్గరికి తీసుకెళ్లాలని కోరుతున్నా. దీన్ని మొట్టమొదటి కార్యాచరణగా పెట్టుకోండి" అని రేవంత్ అన్నారు. కాగా, కృష్ణా, గోదావరిపై గత పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన నిర్లక్ష్యం, వైఫల్యం, అసమర్థత, కక్కుర్తి వల్లే ఈ సమస్యలు వచ్చాయని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. బనకచర్లతో గోదావరి నదిపై తెలంగాణ హక్కులు కోల్పోతామనేది ప్రధాన అభ్యంతరమని, దీనికి వ్యతిరేకంగా గోదావరి బోర్డు నుంచి కేంద్ర జలశక్తి శాఖకు ఫిర్యాదులు చేశామని తెలిపారు. బీఆర్‌ఎస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. ఒక్క చుక్క నీటిపై కూడా రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నవారు బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ సీఎంగా ఉనప్పుడే గోదావరి జలాలను రాయలసీమకు తరలించాలనే నిర్ణయం చంద్రబాబు తీసుకున్నారని తెలిపారు. గోదావరి, కృష్ణా జలాలను పెన్నాకు తరలించడానికి 2019 జూన్ 28న, ఆగస్టు 2న, సెప్టెంబరు 23న వరుసగా జగన్‌తో సమావేశాలు జరిగాయని, చర్చలే కాకుండా ఆ దిశలో చాలా ముందుకెళ్లారని మంత్రి ఉత్తమ్ వివరించారు. బేసిన్లు లేవు.. బేషజాలు లేవు అనేది నీటి వాటాపై పోరాటాల మూలసూత్రాలకు వ్యతిరేకమన్నారు. నీటి విషయంలో కేసీఆర్, జగన్‌ల సమావేశం మోసం చేయడానికే జరిగిందని ఆరోపించారు. గోదావరి–బనకచర్లకు పర్యావరణ అనుమతి రాకుండా తాము అడ్డుకున్నామని తెలిపారు. కాగా, గోదావరి ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను గోదావరి బేసిన్ డిప్యూటీ డైరెక్టర్ సుబ్రమణ్య ప్రసాద్ ఇవ్వగా.. కృష్ణాపై డీఈఈ వెంకటనారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పాల్గొన్నారు.

**కేసీఆర్ ప్రతిపాదనతోనే గోదావరి-బనకచర్ల**

2016 సెప్టెంబరు 21న ఉమాభారతి నేతృత్వంలో జరిగిన భేటీ కేసీఆర్ చేసిన ప్రతిపాదనల ఫలితంగా.. ఆ సమావేశపు పేజీలను చంద్రబాబు దుమ్ము దులిపి గోదావరి–బనకచ ర్ల అనుసంధానం ప్రతిపాదించారని సీఎం రేవంత్ అన్నారు. ఆ సమావేశపు మినిట్స్ 8 పేజీలు ఉంటే... అందులో 6వ పేజీ, రెండో పేరాలో కేసీఆర్ అన్నమాటలను రేవంత్ ఉటంకించారు. 'కృష్ణా బేసిన్‌కు 1000 టీఎంసీలు కావాలి. గోదావరిలో 3 వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయి. వాటిని వాడుకోవడానికి ప్రాజెక్టులు చేపట్టాలి' అని కేసీఆర్ ప్రతిపాదించిన విషయాన్ని రేవంత్ గుర్తు చేశారు. "కేసీఆర్‌కు ఏ దేవుడు చెప్పిండో.. ఏటా 3 వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని, లేని ఏకు పెట్టి, రాచపుండు పెట్టారు. ఆ రాచపుండుతోనే రాయలసీమకు గోదావరి జలాలను తరలించే ప్రాజెక్టుకు డీపీఆర్ సిద్ధం చేయాలని చంద్రబాబునాయుడు వ్యాప్కోసకు 2016లో బాధ్యతలు అప్పగించారు. చంద్రబాబు అధికారంలో ఉన్న తొలిదశలోనే 2016–2019 దాకా కేసీఆర్ వ్యతిరేకించలేదు. 2019లో జగన్ రాగానే. మంచి భోజనం పెట్టి, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చి వారికి గోదావరి జలాలను తరలించడం నేర్పారు" అని రేవంత్ వివరించారు. తొమ్మిదిన్నరేళ్లు నీటిపారుదల శాఖలు నిర్వహించిన హరీశ్‌రావు, కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు తెలంగాణకు గుదిబండగా మారాయని ఆరోపించారు. "811 టీఎంసీల కేటాయింపులు ఉమ్మడి ఏపీకి ఉన్నాయి. వీటిని ఏ విధంగా వాడుకోవాలనే దానిపై 2015లో చర్చ జరిగితే.. 512 టీఎంసీలు ఏపీకి, 299 టీఎంసీలు తెలంగాణకు చాలునంటూ సంతకాలు చేశారు. ఇది తెలంగాణ రైతాంగం పాలిట మరణశాసనంగా మారింది. కృష్ణాలో పరివాహక ప్రాంతం 68 శాతం తెలంగాణలో ఉంది. 32 శాతం ఏపీలో ఉంది. దీని ప్రకారమే కేటాయింపులు జరగాలి. 555 టీఎంసీలు కేటాయించాలని కృష్ణా ట్రైబ్యునల్‌ను కోరుతున్నాం" అని అన్నారు.

**రాగి సంకటి, రొయ్యల పులుసుకే గోదావరి జలాలు ఇచ్చారు..**

కృష్ణా, గోదావరి ప్రాజెక్టులన్నింటి నీటి కేటాయింపులు, వివాదాలు పరిష్కారమైతేనే మిగులు జలాల లెక్క తేలుతుందని రేవంత్ స్పష్టం చేశారు. "సముద్రంలోకి వెళుతున్న నీటిని తాము తీసుకెళుతున్నామని, చంద్రశేఖర్‌రావు 2014- 2023 దాకా తమకు సహకారం అందించారని, రాగి సంకటి, రొయ్యల పులుసుకే నీళ్లు తీసుకోవడానికి వీలు కల్పించారని వారు (ఏపీ) చెబుతున్నారు. ఇప్పుడు ఉత్తమ్, రేవంత్‌రెడ్డి ఎందుకు అడ్డం పడుతున్నారనేది వారి బాధ. మాకు రాగి సంకటితో పనిలేదు. తెలంగాణ హక్కులతోనే సంబంధం ఉంది. వ్యక్తులు ఎవరికైనా పరిచయం ఉన్నంత మాత్రాన రాష్ట్రాల హక్కులు తాకట్టుపెడతామా? ఎక్కడ కొట్లాడాలో అక్కడ కొట్లాడుతాం" అని సీఎం చెప్పారు. బీఆర్‌ఎస్ ధన దాహం తీర్చుకోవడానికి ప్రాజెక్టుల పేరు, ఊరు, అంచనాలు కూడా మార్చిందని ఆరోపించారు. "2007–08లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టారు. 160 టీఎంసీల నీటిని తరలించి, 16 లక్షల ఎకరాలకు నీళ్లివ్వడానికి ఈ ప్రాజెక్టును చేపట్టి 2014 నాటికే రూ.10 వేల కోట్ల పనులు పూర్తి చేశారు. కానీ, తెలంగాణ వచ్చిన తర్వాత ప్రాజెక్టుల రీ ఇంజనీరింగ్ పేరిట గ్రావిటీతో నీళ్లిచ్చే ప్రాజెక్టులను మార్చేశారు. రూ.38 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును రీ ఇంజనీరింగ్ పేరుతో కాళేశ్వరంగా మార్చి రూ.1.50 లక్షల కోట్లకు చేర్చారు. తుమ్మిడిహెట్టి వద్ద కట్టాల్సిన ప్రాజెక్టు మేడిగడ్డకు చేరింది. ప్రాజెక్టు పరిపూర్ణం కావాలంటే ఇంకా రూ.50 వేల కోట్ల పనులు చేయాల్సి ఉంది. రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టి 50 వేల ఎకరాలకు కూడా నీళ్లివ్వలేదు" అని ముఖ్యమంత్రి అన్నారు.

# డబ్బులు వచ్చిపడుతున్నాయ్!

రూ.11.6 లక్షల కోట్లు.. ప్రపంచంలోని వివిధ దేశాల్లోని భారతీయులు 2024%–%25లో మనదేశానికి పంపిన డబ్బులివి. ఇలా అందుకున్న మొత్తం పరంగా ప్రపంచంలో భారత్ అగ్రస్థానంలో నిలిచి ఔరా అనిపించింది. ఈ స్థాయిలో నగదు వెల్లువెత్తడం ఇదే తొలిసారి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను మించి రెమిటెన్స్‌లు ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. దేశాల పరంగా చూస్తే అత్యధికంగా యూఎస్ నుంచి రెమిటెన్స్‌ల వరద పారుతోంది. విదేశాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ మనదేశంలోని తమ వాళ్లకు డబ్బులు పంపే భారతీయులు కోటిన్నరకు పైగానే ఉంటారు. 2024%–%25 ఆర్థిక సంవత్సరంలో ప్రపంచ దేశాలలోని స్వదేశీయుల నుంచి భారత్‌కు బట్వాడా అయిన స్థూల నగదు విలువ 135.46 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.11.6 లక్షల కోట్లకుపైనే) చేరుకుందని భారతీయ రిజర్వు బ్యాంకు విడుదల చేసిన తాజా గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు వచ్చిన మొత్తాల్లో ఇదే అత్యధికమని, మునుపటి ఆర్థిక సంవత్సరం కంటే 14 శాతం ఎక్కువని కూడా ఆర్బీఐ పేర్కొంది. ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం.. 2023–24లో ఇలా అత్యధిక మొత్తం అందుకున్న దేశం మనదే.

**ఆ మూడు దేశాల నుంచే...**

నిజానికి భారత్ ఒక దశాబ్దానికి పైగానే దేశాలన్నిటి కంటే అధిక మొత్తంలో నగదు చెల్లింపులను అందుకుంటోంది. గత ఎనిమిదేళ్లలో భారత్‌కు ఈ నగదు ప్రవాహం రెట్టింపు అయింది. 2016–17లో మన దేశానికి అందిన నగదు మొత్తం 61 బిలియన్ డాలర్లు మాత్రమే. కాగా, గత ఆర్థిక సంవత్సరంలో రెట్టింపునకుపైగా వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాలు, యుద్ధ వాతావరణం, ముడి చమురు ధరలు బలహీనంగా ఉన్నప్పటికీ ఎన్నారైలు స్వదేశానికి పంపుతున్న నగదు మొత్తాలు మాత్రం ఏటా పెరుగుతూ ఉండటం గమనార్హం. అమెరికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, యూకే.. ఏటా భారత్‌కు బట్వాడా అవుతున్న నగదు మొత్తంలో ఈ మూడు దేశాల నుంచే దాదాపు 60 శాతం మనదేశానికి వస్తోంది. ఇదే సమయంలో జి.సి.సి. (గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్) దేశాల నుంచి వస్తున్న నగదు స్వల్పంగా తగ్గుతోంది. (ఆధారం : ఆర్బీఐ)

**ప్రధానంగా ఇంటి ఖర్చులకే**

ప్రపంచ బ్యాంకు డేటా ప్రకారం కూడా ఇండియానే ఎక్కువ నగదును పొందుతున్న దేశంగా ఉంది. 2024లో మెక్సికో 68 బిలియన్ డాలర్ల అంచనా మొత్తంతో రెండవ స్థానంలో, చైనా 48 బిలియన్లతో మూడవ స్థానంలో ఉంది. భారత్‌కు ప్రధానంగా వివిధ దేశాలకు వెళ్లిన స్వదేశీయుల నుంచే నగదు అందుతోంది. ఇలా దేశాలకు బట్వాడా అయే నగదు మొత్తాలను అంతర్జాతీయ ద్రవ్య నిధి రెండు రకాలుగా వర్గీకరించింది. ఒకటి ప్రాథమిక ఆదాయ ఖాతా కింద ఉద్యోగులు తమ సంపాదన నుంచి ఇళ్లకు పంపిస్తున్నవి, రెండు.. ద్వితీయ ఆదాయ ఖాతా కింద వ్యక్తిగత మొత్తాల బదిలీలు (ఉదా: విరాళాలు, నగదు సహాయాలు వగైరా..) భారత్ విషయంలో %–% నగదు బట్వాడాలు అన్నవి ప్రధానంగా విదేశాలలో నివసిస్తున్న భారతీయ ఉద్యోగులు, కార్మికుల నుంచి కుటుంబ నిర్వహణ కోసం అందుతున్నవేనని ఆర్బీఐ 2025 మార్చిలో తన నెలవారీ బులెటిన్‌ లో పేర్కొంది.

**పెట్టుబడుల కంటే ఎక్కువ!**

నగదు బదిలీ ఖర్చులు తక్కువగా ఉండే దేశాలలో భారత్ నేటికీ ఒకటిగా కొనసాగుతోందని ఆర్బీఐ డేటా వెల్లడించింది. 'భారత్‌కు అందుతున్న నగదు మొత్తం భారత్‌కు వస్తున్న స్థూల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల కంటే ఎక్కువగా ఉంది. దాంతో బయటి నుంచి వచ్చే నగదు భారత్‌కు ఒక స్థిరమైన వనరు అయింది' అని ఆర్బీఐ సిబ్బంది సర్వే నివేదిక పేర్కొంది. అంతేకాకుండా, ఆ మొత్తాలు భారతదేశ వాణిజ్య లోటు నిధుల భర్తీలో ముఖ్య పాత్ర వహిస్తున్నాయి. 2024%–%25 ఆర్థిక సంవత్సరంలో స్థూల నగదు ప్రవాహం దేశంలోని 287 బిలియన్ల వాణిజ్య లోటులో దాదాపు సగంగా (47 శాతం) ఉంది.

# పక్షులకూ భూతాపం సెగలు

ఆచార వ్యవహారాలు, సంస్కృతికి పట్టు గొమ్మ ల్లాంటి పల్లెటూర్లలో ఉదయం వెచ్చటి సూర్య కిరణ కాంతులు ఎంతటి హాయి గొల్పుతాయో అక్కడి పక్షుల కిలకిలారావాలు అంతకంటే ఎక్కువగా మనల్ని మైమరపింపజేస్తాయి. ఎలాంటి బాదరబందీలేకుండా స్వేచ్ఛగా విహరించే అలాంటి పక్షిజాతులకు ఇప్పుడు మానవ తప్పిదాలు శాపంగా మారుతున్నాయి. శిలాజ ఇంధనాల విచ్చలవిడి వినియోగం, ఇష్టారీతిన సాగుతున్న మానవ కార్యకలాపాలు, పరిశ్రమల కాలుష్యం, అడవుల నరికివేత తదితరాలతో భూగోళం మండిపోతోంది. భూతాపోన్నతి ఏటికేడు పైకి పోతోంది తప్ప కిందకు దిగిరావట్లేదు. ఈ వాతావరణ మార్పుల దుష్ప్రభావాలు ఇప్పుడు పక్షులపై పడ్డాయి. అన్నెంపున్నెం ఎరుగని పక్షులను వాతావరణమార్పుల మాటున పరోక్షంగా మానవుడు చేజేతులా చంపేస్తున్నాడన్న కఠోర వాస్తవాలు తాజాగా వెలుగుచూశాయి. వాతావరణ మార్పుల కారణంగా 500కుపైగా పక్షిజాతులు త్వరగా అంతరించిపోయే ప్రమాదపుటంచునకు చేరుతున్నాయని తాజా అధ్యయనం ఒకటి కుండబద్దలు కొట్టింది. ఇంగ్లండ్‌లోని బెర్క్‌షైర్‌లోని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్ పరిశోధకులు చేసిన అధ్యయనం ప్రకారం అడవుల నరికివేత కారణంగా తమ సహజ ఆవాసాలను కోల్పోతున్న వందలాది పక్షిజాతులు వచ్చే వందేళ్లలో కనుమరుగవడం ఖాయమని పరిశోధకులు తేల్చిచెప్పారు.



**మూడు రెట్లు పెరిగిన ముప్పు**

గతంలోనూ వ్యాధులు ప్రబలడం, సహజావరణంలో ఆహారం, అస్తిత్వం కోసం పోటీ, కొత్త ప్రాంతాలకు వలసలు.. ఇలా పలు కారణాల కారణంగా కొన్ని పక్షిజాతులు అంతర్ధానమయ్యాయి. అయితే 1500 సంవత్సరం నుంచి చూస్తే నాడు అంతరించిపోయిన పక్షిజాతుల కంటే ఇప్పుడు వాతావరణ మార్పులు, అడవుల నరికివేత కారణాలతో అంతర్ధానమవుతున్న పక్షిజాతుల సంఖ్య మూడు రెట్లు ఎక్కువగా ఉందని పరిశోధకులు ఆందోళన వ్యక్తంచేశారు. సంబంధిత పరిశోధనా తాలూకు వివరాలు 'నేచర్ ఎకోలజీ అండ్ ఎవల్యూషన్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఒంటె మెడ గొడుగు పక్షి, హెల్మెటెడ్ హార్న్‌బిల్ వంటి ప్రఖ్యాత పక్షిజాతులు సైతం అంతరించిపోయే ప్రమాదముంది. " ఇప్పటికే పరిస్థితి చేయిదాటి పోయిందనే చెప్పాలి. అడవుల నరికివేత, వేటను ఆపడంతోపాటు వాతావరణ మార్పులకు అడ్డుకట్టవేసినా పెద్దగా ప్రయోజనం ఉండదు. ఇప్పుడు మరింతగా శ్రమించాల్సి ఉంది. ప్రత్యేకంగా ఈ జాతి పక్షులను పెంచి వీటి సంతతిని వృద్ధి చేయాలి. బ్రీడింగ్ విధానాలను అమలుచేయాలి" అని పరిశోధనలో కీలక రచయిత కెర్రీ స్టీవార్ట్ వ్యాఖ్యానించారు.

**విస్తృతస్థాయిలో పరిశోధన**

వాతావరణ మార్పుల ప్రతికూల ప్రభావం ఏఏ జాతి పక్షులపై అత్యధికంగా ఉందనేది నిర్ధారించుకునేందుకు పరిశోధకులు పెద్ద కసరత్తే చేశారు. అంతరించిపోయే ప్రమాదమున్న శిలీంధ్రాలు, మొక్కలు, జంతువులు, పక్షుల జాబితాను తెప్పించి అందులోని 10,000కుపైగా పక్షిజాతులపై సమగ్రస్థాయిలో అధ్యయనం చేశారు. ముఖ్యంగా వాతావరణ మార్పు ప్రభావాలకు లోనయ్యే పెద్ద రెక్కల పక్షులపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. పెద్ద రెక్కల పక్షులు ఎక్కువగా వేటగాళ్ల బారిన పడుతున్నాయి. ఈ పక్షులుండే అటవీ ప్రాంతాలు సైతం గనుల తవ్వకం, నూతన పరిశ్రమల ఏర్పాటు వంటి కారణాలతో కనుమరు గవుతు న్నాయి. " ఆధునిక ప్రపంచంలో పక్షిజాతుల అంతర్ధానం అనేది మరో అతిపెద్ద ముప్పు. అరుదైన, అంతర్ధానమవుతున్న పక్షిజాతుల సంరక్షణ ఇప్పుడు తక్షణావసరం" అని స్టీవార్ట్ అన్నారు. " అడవి బాగుండాలంటే పక్షులు ఉండాలి. పక్షులు అడవికి ఎంతో మేలుచేస్తాయి. వందల వేల రకాల చెట్ల పళ్లను తిని గింజలను విస్తారంగా పడేస్తాయి. తద్వారా అడవి అంతటా అన్ని రకాల మొక్కలు పుట్టుకొస్తాయి. రోజు లెక్కలేనన్ని కీటకాలను తిని పురుగుల అతి బెడదను నివారిస్తాయి. ఆకుల్ని, పూతను తిని చెట్లను నాశనంచేసే చిన్న కీటకాలను పక్షులు వేటాడి ఆయా ప్రాంతాల్లో చెట్లను పరోక్షంగా కాపాడతాయి. చిన్న పక్షులు చెట్ల పరపరాగ సంపర్కానికీ దోహదపడి పూత, కాతకు కారణమవుతాయి. అడవిలో ఆహారచక్రం సవ్యంగా ముందుకు సాగాలన్నా పక్షులు ఉండాల్సిందే. ఇంతటి కీలకమైన వందలాది పక్షిజాతులు కనుమరుగైతే జరిగే జీవావరణ నష్టాన్ని పూడ్చడం అసాధ్యం. అందుకే తక్షణం అడవుల అనవసర నరికివేతకు స్వస్తి పలకాలి. వేటగాళ్ల ఆగడాలను అడ్డుకోవాలి. అరుదైన పక్షులను ప్రత్యేకంగా పెంచి వాటి సంతతిని వృద్ధి చెందించాలి" అని పరిశోధనలో మరో సీనియర్ రచయిత్రి, ప్రొఫెసర్ మాన్యులా గోంజాల్వెజ్ సారెజ్ చెప్పారు.

# అధికారమే లక్ష్యంగా పనిచేయాలి

తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే ఏకైక లక్ష్యమని, గోల్కొండ కోటపై కాషాయ జెండాను ఎగరేస్తామని ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన పార్టీ సభలో ఆయన తొలిసారిగా కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. తనను సౌమ్యుడిగా భావించవద్దని, ప్రజా సమస్యలపై పోరాటంలో తాను ఎప్పుడూ ముందే ఉంటానని ఆయన హెచ్చరించారు. ఎంతోమంది కార్యకర్తలు, నేతల త్యాగాల పునాదులపైనే బీజేపీ నేడు ఈ స్థాయిలో నిలిచిందని రామచందర్‌రావు అన్నారు. "ప్రజాస్వామ్యబద్ధమైన, వికసిత తెలంగాణ నిర్మాణం బీజేపీతోనే సాధ్యం. అందుకే ప్రజలు మనవైపు ఆశగా చూస్తున్నారు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలి" అని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా వంటి జాతీయ నాయకత్వం సహకారంతో తెలంగాణలో పార్టీని మరింత ముందుకు నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

**నేను సౌమ్యుడిని కాదు.. పోరాటయోధుడిని**

కొందరు తనను సౌమ్యుడిగా అభివర్ణిస్తున్నారని, కానీ అది నిజం కాదని రామచందర్‌రావు అన్నారు. "నేను సౌమ్యుడిని కాదు. విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై పోరాడుతున్నాను. విద్యార్థుల హక్కుల కోసం పోరాడి 14 సార్లు జైలుకు వెళ్లాను. పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నాను. ప్రభుత్వంపై నా పోరాటం ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఉంటుంది. తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడతాను" అని ఆయన స్పష్టం చేశారు.

**కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై రామచందర్‌రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "కాంగ్రెస్ పార్టీ ఒక ఫేక్ న్యూస్ యూనివర్సిటీని నడుపుతోంది. సోషల్ మీడియాలో బీజేపీ నేతలను లక్ష్యంగా చేసుకుని ట్రోల్ చేస్తున్నారు. వారి తప్పుడు ప్రచారాలను మనం సమర్థంగా తిప్పికొట్టాలి" అని ఆయన కార్యకర్తలకు సూచించారు.

**పార్టీలో అందరూ సమానమే**

ప్రపంచంలోనే 14 కోట్ల సభ్యత్వాలతో అతిపెద్ద పార్టీ అయిన బీజేపీకి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం గర్వంగా ఉందని రామచందర్‌రావు తెలిపారు. తాను అధ్యక్షుడిగా కాకుండా ఒక సాధారణ కార్యకర్తగానే పనిచేస్తానని చెప్పారు. "మన పార్టీలో కొత్త, పాత అనే తేడాలు లేవు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ బీజేపీ కుటుంబ సభ్యులే. పార్టీలోకి కొత్త రక్తం రావాలి. యువత, మహిళలు పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరి పార్టీని బలోపేతం చేయాలి" అని ఆయన కోరారు. ప్రజలు, కార్యకర్తలు, నేతలు ఐక్యంగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## సుప్రీంలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు



న్యూఢిల్లీ

సుప్రీంకోర్టు చరిత్రలో తొలిసారిగా రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయి. అత్యున్నత న్యాయస్థానంలో ప్రత్యక్ష నియామకాలు, పదోన్నతుల్లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లు కల్పిస్తూ జూన్ 24న సర్క్యులర్ జారీ చేశారు. జూన్ 23 నుంచే రిజర్వేషన్ విధానం అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు. ఈ మేరకు మోడల్ రిజర్వేషన్ రోస్టర్, రిజిస్టర్‌ను సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. దీని ప్రకారం.. సుప్రీంకోర్టులో పదోన్నతుల్లో ఎస్సీ ఉద్యోగులకు 15 శాతం, ఎస్టీ ఉద్యోగులకు 7.5 శాతం కోటా కల్పిస్తారు. రిజిస్ట్రార్లు, సీనియర్ పర్సనల్ అసిస్టెంట్లు, అసిస్టెంట్ లైబ్రేరియన్లు, జూనియర్ కోర్టు అసిస్టెంట్లు, చాంబర్ అటెండెంట్లు ఈ రిజర్వేషన్లకు అర్హులు. న్యాయమూర్తులకు ఇవి వర్తించవు. రిజర్వేషన్ విధానంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ స్పందించారు. ప్రభుత్వ సంస్థలు, వివిధ హైకోర్టుల్లో రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయని గుర్తుచేశారు. సుప్రీంకోర్టునూ అమల్లోకి తీసుకురావడం సరైన నిర్ణయమని అభిప్రాయడ్డారు. సుప్రీంకోర్టులో రెండో దళిత ప్రధాన న్యాయమూర్తిగా ఆయన రికార్డుకెక్కిన సంగతి తెలిసిందే. దేశ అత్యున్నత న్యాయస్థానంలో ఎస్సీ, ఎస్టీల ప్రాతినిధ్యం పెంచడానికి ఈ రిజర్వేషన్లు దోహదపడతాయని న్యాయ నిపుణులు చెబుతున్నారు.

## రేషన్ పోర్టబిలిటీకి మంచి ఆదరణ

-మొదటిపేజీ తరువాయి

నమోదైంది. ఉగాది కానుకగా ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం పంపిణీ ప్రారంభించడంతో రేషన్ బియ్యం తీసుకునేవారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. జూన్‌లో 3 నెలల (జూన్‌తో పాటు జులై, ఆగస్టు) బియ్యం ఒకేసారి పంపిణీ చేసిన విషయం తెలిసిందే. దీంతో గత నెలలో బియ్యం తీసుకోకపోతే జులై, ఆగస్టు నెలల కోటా కూడా పోతుందన్న భయంతో చాలామంది తీసుకున్నారు. దీంతో ఆ సంఖ్య 94.62 శాతానికి పెరిగింది.

**అత్యధిక పోర్టబిలిటీ మేడ్చల్‌లో 116.52 శాతం**

రాష్ట్రంలో అత్యధిక రేషన్ పోర్టబిలిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 116.52 శాతంగా నమోదైంది. ఇతర జిల్లాల ప్రజలు ఎక్కువగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఉద్యోగాలు, ఉపాధి కోసం ఉంటుండటంతో ఈ మూడు జిల్లాల్లో కేటాయించిన దానికంటే తీసుకున్న బియ్యం అధికంగా ఉంది. మరోవైపు వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్ జిల్లాల్లో రేషన్ బియ్యం పంపిణీ వరుసగా 81.28, 81.98, 82.09 శాతాలుగా నమోదైంది. ఈ జిల్లాల్లో కొందరు ఇతరప్రాంతాలకు ఉపాధికోసం వెళ్లడంతో ఇక్కడ రేషన్ బియ్యం తక్కువ మంది తీసుకున్నట్లు తెలుస్తోంది.

## 40 దాటిన మృతుల సంఖ్య!

సంగారెడ్డి/రామచంద్రాపురం

సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు మహా విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘోర దుర్ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతూ మంగళవారం రాత్రికి 40 దాటినట్లు సమాచారం. వీరిలో 15 మంది వివరాలు తెలిశాయి. పలువురు కార్మికులు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. మరో 16 మంది ఆచూకీ కోసం కుటుంబసభ్యుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. మిగతా వారి జాడ తెలియాల్సి ఉంది. శిథిలాల తొలగింపు ప్రక్రియ కొనసాగే కొద్దీ ఒక్కొక్కటిగా మృతదేహాలు బయటకు వస్తున్నాయి. ప్రమాదం జరిగినప్పుడు పరిశ్రమలో 143 మంది ఉన్నట్లు భావిస్తుండగా, ఇందులో 58 మంది ప్రాణాలతో బయటపడినట్లు అధికారులు గుర్తించారు. అలాగే ప్రమాదంలో 36 మంది మాత్రమే మరణించారని ప్రకటించారు.

**అర్ధరాత్రి వరకు సహాయక చర్యలు**

పేలుడు తీవ్రత భారీగా ఉండటంతో అడ్మినిస్ట్రేషన్, క్వాలిటీ కంట్రోల్ విభాగం భవనాలు కుప్పకూలాయి. శిథిలాల తొలగింపు ప్రక్రియ మంగళవారం అర్ధరాత్రి వరకు కొనసాగింది. మరోవైపు యంత్రాలు, వాటి విడిభాగాలు, పైపులు, రేకులు చెల్లా చెదురయ్యాయి. శిథిలాలను తొలగించేందుకు ఎన్‌డీఆర్‌ఎఫ్, హైడ్రా బృందాలు శ్రమిస్తున్నాయి. బయటపడిన కార్మికుల మృతదేహాలు ఛిద్రమయ్యాయి. ఎక్కడికక్కడ మాంసపు ముద్దలు పడిపోయాయి. వంద మీటర్ల వరకు ఎగిరిపడ్డాయి. మృతదేహాలను, మాంసపు ముద్దలను బెడ్‌షీట్ లాంటి వాటిల్లో కట్టి మార్చురీకి తరలిస్తున్నారు. పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి ఏకంగా 36 మృతదేహాలు రావడంతో మార్చురీ గదిలో శవాల గుట్ట తయారైంది.

**డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహించాకే..**

మృతదేహాలు గుర్తు పట్టలేనంతగా ఛిద్రం కావడంతో వాటిని బంధువులకు అప్పగించేందుకు డీఎన్‌ఏ పరీక్షలు చేయడం అనివార్యమైంది. ఉస్మానియా ఆసుపత్రికి చెందిన ఫోరెన్సిక్ బృందాలు..తమవారి ఆచూకీ చెప్పాలంటూ వస్తున్న మృతుల కుటుంబీకుల రక్తనమూనాలు సేకరిస్తున్నారు. పేలుడు ఘటనలో గల్లంతైన వారి వివరాల సేకరణకు ఐలా క్లినిక్‌లో హెల్ప్ డెస్క్‌ను నిర్వహిస్తున్నారు. మంగళవారం అక్కడ రక్త పరీక్షలను నిర్వహించారు. అలాగే పటాన్‌చెరు ప్రభుత్వాస్పత్రిలో కూడా డీఎన్‌ఏ టెస్టులు చేస్తున్నారు. డీఎన్‌ఏలు సరిపోల్చుకున్నాకే మృతదేహాలను అప్పగిస్తున్నారు. డీఎన్‌ఏ రిపోర్టు రావడానికి 48 గంటల వరకు సమయం పడుతుండటంతో మృతదేహాల అప్పగింత ఆలస్యమవుతోంది. మంగళవారం రాత్రి వరకు 13 మృతదేహాలను గుర్తించిన అధికారులు.. ఇందులో 11 మృతదేహాలను వారి కుటుంబసభ్యులకు అప్పగించారు. ఆస్పత్రుల్లో చేరినవారిలో కొందరు మరణించారని తెలుస్తుండగా, అధికారులు మాత్రం ధ్రువీకరించడం లేదు.

**రూ.లక్ష తక్షణ ఆర్థిక సాయం**

11 మంది మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున తక్షణ సాయంగా రూ.లక్ష చొప్పున అందించారు. 34 మంది క్షతగాత్రుల కుటుంబాలకు రూ.50 వేల చొప్పున ఇచ్చారు. జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, రెవెన్యూ అధికారులు వారి కుటుంబాలకు ఈ మొత్తాన్ని నగదు రూపంలో అందజేశారు. మృతదేహాలను తరలించేందుకు వాహనాలను ఏర్పాటు చేశారు. మృతుల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన నిరుపేదలే ఎక్కువగా ఉండటంతో మృతదేహాల తరలింపునకు వారి కుటుంబసభ్యులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

**తమవారి కోసం పరిశ్రమ, మార్చురీ వద్ద ఆరా**

ప్రమాదం జరిగాక ఇప్పటివరకు ఆచూకీ లభించని వారి కుటుంబసభ్యుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. పరిశ్రమ వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లో ఉన్న అధికారుల వద్దకు వెళ్లి తమ వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఆచూకీ లభించకపోవడంతో పటాన్‌చెరు ప్రభుత్వాసుపత్రి మార్చురీ వద్దకు వచ్చి అధికారులను ఆరా తీశారు. అక్కడా ఏమీ తెలియకపోవడంతో కన్నీటి పర్యంతమయ్యారు.

# సార్వత్రిక విశ్వవిద్యాలయ పితామహుడు

మారుమూల పల్లెలో జన్మించి, అంచెలంచలుగా పైకి ఎదుగుతూ, ఉన్నత చదువులు చదివి, విదేశాలలో విద్యనభ్యసించి, విద్యారంగంలో వినూత్న, విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టిన మేధావి ప్రొఫెసర్ గడ్డం రాంరెడ్డి. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గా, వైస్ ఛాన్సలర్ గా, బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయ ప్రథమ వైస్ ఛాన్సలర్ గా, ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ గా, భారత సమాజ విజ్ఞాన పరిశోధనా మండలి దక్షిణ ప్రాంతీయ కేంద్ర వ్యవస్థాపక డైరెక్టర్ గా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్ గా తన మేధో సంపత్తిని ధారబోసిన మహనీయుడు ఆయన. దూరవిద్య ప్రముఖులు, సమాజ శాస్త్ర విజ్ఞానంలో మేటి వ్యక్తి, సార్వత్రిక విశ్వవిద్యాలయ పితామహుడు" గా గుర్తింపు పొంది, జి.రాంరెడ్డిగా సుపరిచితులైన గడ్డం రాంరెడ్డి (డిసెంబరు 4, 1929 – జూలై 2, 1995) 1929 డిసెంబరు 4న కరీంనగర్ జిల్లా మైలారం గ్రామంలో జన్మించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో రాజ నీతి శాస్త్రంలో ఎమ్.ఎ. పట్టా పొంది పి.హెచ్.డి. స్వీకరించారు. 1977 వరకు అదే యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పనిచేశారు. 1977 నుండి 1982 మధ్య కాలంలో వైస్ ఛాన్సలర్ గా పనిచేశారు. హైదరాబాదు లోని భారత సమాజ విజ్ఞాన పరిశోధనా మండలి, దక్షిణ ప్రాంతీయ కేంద్రానికి వ్యవస్థాపక డైరెక్టర్ గా సమాజ శాస్త్రంలో పలు ప్రయోగాలు చేసి సఫలీకృ తులైనారు. 1980 దశాబ్దంలో దూరవిద్య వైపు దృష్టి మళ్ళించి, ప్రపంచ ప్రసిద్ధిచెందిన బ్రిటిష్ ఓపెన్ యూనివర్సిటీ గురించి నిశితంగా పరిశీలించి, దూర విద్యపై విశేషాధ్యయనం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కోరిక మేరకు సార్వత్రిక విశ్వ విద్యాలయం మన రాష్ట్రంలో ప్రారంభించే విషయంలో ఒక నివేదిక సమర్పించారు. వెంటనే ప్రభుత్వం ఆమోదించి 1982 లో దేశంలో మొట్ట మొదటగా ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయం ఏర్పడింది. దీనికే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయంగా నామకరణం చేశారు. దీనికి మొదటి వైస్ ఛాన్సలర్ గా రాంరెడ్డి నియమితులైనారు. అయన చేస్తున్న కృషిని గుర్తించిన భారత ప్రభుత్వం 1985లో ప్రారంభించిన ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ గా ఆయనను



నియమించింది. అక్కడ రాంరెడ్డి తన. మేథో మధనంతో చేసిన కృషి అంతర్జాతీయ గుర్తింపు పొందింది. తరువాత 1991లో భారత ప్రభుత్వం రాంరెడ్డిని కొత్త ఢిల్లీలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్ గా నియమించింది. ప్రపంచంలోని ప్రముఖ సార్వత్రిక విశ్వ విద్యాలయాలను పరిశీలించి సార్వత్రిక వ్యవస్థకు ఒక చక్కని నమూనా తయారు చేసి తొలిసారిగా ఆసియా అభివృద్ధి బ్యాంకు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సదస్సులో ప్రకటించారు. ఆ నమూనా పలు దేశాలలో సార్వత్రిక విశ్వ విద్యాలయాలు ఏర్పాటు చేసుకోడానికి తోడ్పడింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం తమ మొదటి సార్వత్రిక విశ్వ విద్యాలయానికి రాంరెడ్డి సలహాదారుగా నియమించు కోవడం విశేషం. ఆంధ్ర ప్రదేశ్ లోను, భారతదేశం లోను రాంరెడ్డి కి కొన్ని విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్ పట్టాలు ప్రదానం చేశాయి. ఉస్మానియా విశ్వ విద్యాలయం లోని దూరవిద్యా విభాగానికి ఆయన పేరు పెట్టారు. రారెడ్డికి 1994లో ప్రతిష్ఠాత్మకమైన శ్రీ రాజా లక్ష్మీ పురస్కారం ప్రదానం చేశారు. ఒక వ్యక్తి ఉన్నత విద్యను అభ్యసించడం సాధారణం. కానీ దేశంలోని ఎంతో మందికి ఆ విద్యను అభ్యసించే అవకాశం కల్పించడం అసాధారణం. దేశ ఆర్థిక సామాజిక సమగ్రాభివృద్ధికి విద్య ఒక్కటే మార్గమని నిర్దేశిస్తూ మారుమూల గ్రామాల ప్రజలు సైతం దూర విద్య ద్వా రా విద్యను పొందవచ్చని నిరూపించారు. విద్యా రంగంలో ఎన్నో సంస్కరణలను తీసుక వచ్చిన రాంరెడ్డి నిరంతర స్ఫూర్తిదాతగా నిలిచారు. స్నేహ పూర్వక పరిపాలన అధ్యక్షునిగా ఉప కులపతులకు ఆదర్శప్రాయులైనారు. ఉన్నత విద్యలో, ప్రధానంగా దూరవిద్యకు ఊతమిచ్చి, నేడు సర్వత్రా దూర విద్య అందుబాటు లోకి రావడానికి కారణభూతులైన దూర విద్య పితామహులు రాంరెడ్డి లండన్ లో జూలై 2, 1995లో మరణించారు.

# అంతా అధిష్ఠానం చేతుల్లోనే..

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై మరోసారి ఊహాగానాలు ఊపందుకున్నాయి. విజయదశమి నాటికి అధికార కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి పీఠంతోపాటు పిసిసి అధ్యక్ష స్థానం, మంత్రివర్గంలో మార్పులు చోటుచేసుకుంటాయని గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ అసమ్మతి నేతలు బహిరంగంగానే ప్రకటనలు చేస్తున్నారు. అయితే అధికార మార్పిడి ఉండబోదని, సిద్ధరామయ్యే పూర్తికాలం పదవిలో కొనసాగుతారని ఆయన వర్గం నేతలు ధీమాగా ఉన్నారు. ఒకవేళ ముఖ్యమంత్రి స్థానాన్ని ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు వదిలి పెట్టాల్సిన పరిస్థితి వస్తే పిసిసి అధ్యక్ష పదవిని తనకు చిరకాలంగా మద్దతు ఇస్తూ వస్తున్న మంత్రి సతీశ్ జారి?హొళికి కట్టబెట్టాలని సిద్ధరామయ్య పార్టీ అధిష్ఠానాన్ని కోరినట్లు సమాచారం. మరోవైపు కర్ణాటకలో అధికార మార్పిడి గురించి సోమవారం విలేఖరులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందిస్తూ, అంతా పార్టీ అధిష్ఠానవర్గం చేతుల్లో ఉందని వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ విషయంపై ప్రతిపక్ష బిజెపి నేత తేజస్వి సూర్య స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీలో అధిష్ఠానవర్గం అనేది దయ్యం లాంటిదని, అది ఎవరికీ కనిపించదు, వినిపించదని ఎద్దేవా చేశారు. పార్టీకి అధ్యక్షుడు అధిష్ఠానం కానప్పుడు మరెవరని కూడా ఆయన ఎదురుప్రశ్న వేశారు. మరోవైపు రాష్ట్ర కాంగ్రెస లో ఎలాంటి లుకలుకలు లేవని, తాను, శివకుమార్‌లు కలిసి బాగానే పని చేస్తున్నామని చెప్పడానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రయత్నిస్తున్నారు. సోమవారం మైసూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఇరువురు నేతలు చేతులు పట్టుకుని పైకెత్తి తాము కలిసే ఉన్నామని చెప్పే ప్రయత్నం చేశారు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటినుంచీ ఇరువురు నేతలు కలిసి ఉన్నట్లు పైకి కనిపించినా ఇద్దరి మధ్య దూరం కొనసాగుతూనే ఉందనేది పార్టీ వర్గాల అభిప్రాయం. వాస్తవానికి 2023లో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినప్పటినుంచి కూడా ముఖ్యమంత్రి పీఠంపై వివాదం కొనసాగుతూనే ఉంది. సిఎం పదవికోసం సిద్ధరామయ్యతో పాటు శివకుమార్ కూడా గట్టిగానే ప్రయత్నించారు. ఇరువురూ చెరి రెండున్నరేళ్లు సిఎం పదవి చేపట్టేలా ఒప్పందం కుదిరినట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై అటు పార్టీ అధిష్ఠానం కానీ, ఇటు సిద్ధరామయ్య, శివకుమార్‌లు కానీ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. రాష్ట్రంలో సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవి చేపట్టి రెండేళ్లు పూర్తి కావస్తుండడంతో ఇప్పుడు మరోసారి



నాయకత్వం మార్పుపై ఊహాగానాలు మొదలయ్యాయి. వాస్తవానికి ముడా స్కామ్, వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణం వెలుగులోకి వచ్చినప్పటినుంచి సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవినుంచి తప్పుకోవాలని అటు ప్రతిపక్ష బిజెపితో పాటుగా ఇటు కాంగ్రెస్‌లోని అసమ్మతి నేతలు డిమాండ్ చేస్తూనే ఉన్నారు. అంతేకాదు, సిద్ధరామయ్య తప్పుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోతుందని అప్పుడు 'సందట్లో సడేమియా'గా తాము అధికారంలోకి రావ్చని కాషాయ నేతలు భావిస్తున్నారని, కాంగ్రెస్‌లో అసమ్మతి కుంపట్ల వెనుక ఆ పార్టీ హస్తముందన్న విమర్శలు కూడా ఉన్నాయి. అధికారంలోకి రావడంకోసం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఖాళీ ఖజానా పెద్ద అడ్డంకిగా మారడంతో సిద్ధరామయ్య సర్కార్‌పై ప్రజల్లో అసహనం మొదలైంది. దీనికి తోడు నిధులు లేకపోవడం, ఎక్కడికక్కడ అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోవడంతో అధికార పార్టీ నేతల్లో సైతం అసంతృప్తి ఉంది. ఈ తరుణంలో మళ్లీ పార్టీలో అసమ్మతి గళం బలంగా వినిపించడం మొదలైంది. డిప్యూటీ సిఎం శివకుమార్ రెండు, మూడు నెలల్లో ముఖ్యమంత్రి అవుతారంటూ ఆయనకు సన్నిహితుడైన కాంగ్రెస్ ఎంఎల్ఎ ఇక్బాల్ హుస్సేన్ రెండు రోజుల క్రితం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివర్లోగా కర్ణాటకలో నాయకత్వ మార్పు చేయాలని అధిష్ఠానం భావిస్తోందనే ఊహాగానాలు వినిపిస్తున్న తరుణంలో ఇక్బాల్ కామెంట్స్ రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎవరు చెమటోడ్చారో అందరికీ తెలుసునని కూడా ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. తాను దాపరికపు మాటలు చెప్పనని, వాస్తవాలే చెప్తున్నానని ఆయన చేసిన వ్యాఖ్యలతో పరిస్థితి చేయిదాటేలా ఉందని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా భావించినట్లు కనిపిస్తోంది. కర్ణాటక పార్టీ వ్యవహారాల ఇంచార్జి, పార్టీ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సుర్జేవాలాను హుటాహుటిన బెంగళూరుకు పంపించింది. మూడు రోజుల పాటు రాష్ట్రంలోనే ఉండనున్న ఆయన అసమ్మతి ఎంఎల్ఎలం దరితో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసు కుంటారని, ఆ తర్వాత అధిష్ఠానానికి ఆయన అందించే నివేదికపై సిద్ధరామయ్య భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఏదిఏమైనా కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి మొదటినుంచీ కలహాల కాపురంగానే ఉండడం గమనార్హం. పార్టీ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లో అత్యంత కీలకమైన కర్ణాటకలో పరిస్థితితో కాంగ్రెస్ అధిష్ఠానానికి కూడా తల బొప్పి కడుతోంది.

## నాటక రంగానికి పోణంగి ఎనలేని సేవలు


తెలుగు నాటక రంగానికి పోణంగి శ్రీరామ అప్పారావు చేసిన సేవలు సాటి రానివి. అంతేకాదు ఉపాధ్యాయునిగా, ఉపన్యాసకునిగా, పరిపాలనా దక్షునిగా, రచయితగా, పరిశోధకునిగా ఆచార్య పోణంగి శ్రీ రామ అప్పారావు చేసిన కృషి అనన్య సామాన్యం. తెలుగు జాతికి, కీర్తి ప్రతిష్టలు తెచ్చిన మహా మనీషి పోణంగి. పోణంగి శ్రీరామ అప్పారావు (జూలై 21, 1923 – జూలై 2, 2005) నాటకకర్త, అధ్యాపకులు, నాట్యశాస్త్రం అనువాదకులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత. అప్పారావు 1923, జూలై 21 వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా, కొవ్వూరు తాలూకా, బందపురంలో జన్మించారు. కొవ్వూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో, విజయవాడ శ్రీరాజా రంగయ్యప్పారావు కళాశాలలో, ఆంధ్ర విశ్వ విద్యాలయంలోను విద్యాభ్యాసం చేశారు.తెలుగు నాటక వికాసం' అనే అంశంపై పరిశోధన చేసి 1961 లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా స్వీకరించారు. తెలుగు నాటక రంగాన్ని గురించిన సర్వ సమగ్రమైన గ్రంథమిది. 1967లో ఈ గ్రంథం వెలువడిన నాటినుంచి నాటక రంగానికి ప్రామాణిక గ్రంథంగా విరాజిల్లుతుంది. దీనికి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి లభించింది.భీమవరం, రాజమండ్రి, కడప, శ్రీకాకుళం, మద్రాసు కళాశాలలో, మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ఉపన్యాసకులుగా, హైదరాబాద్ న్యూ గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా, పాఠ్య పుస్తకాల ప్రత్యేకాధికారిగా, సాంస్కృతిక శాఖ ప్రత్యేకాధికారిగా, తెలుగు అకాడమీ – అంతర్జాతీయ తెలుగు సంస్థల స్థాపక డైరెక్టర్ గా, ప్రథమ ప్రపంచ తెలుగు మహా సభల ప్రధాన కార్యదర్శిగా, సాంస్కృతిక వ్యవహారాల శాఖ డైరెక్టర్ గా, ఆయా పదవులకే వన్నె తెచ్చారు. రాష్ట్ర సంస్కృతిక వ్యవహారాల శాఖ సంచాలకునిగా, తెలుగు అకాడమీ, అంతర్జాతీయ తెలుగు సంస్థ (అదే శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంగా మారింది) వ్యవస్థాపక సంచాలకునిగా అప్పారావు ఎనలేని సేవలందించారు. గతంలో హైదరాబాద్‌లో జరిగిన ప్రప్రథమ అంతర్జాతీయ తెలుగు మహా సభలకు ప్రధాన కార్యదర్శి హోదాలో నిర్విరామంగా శ్రమించి, "నభూతో నభవిష్యతి" గా విజయ వంతం చేశారు. ఆనాటి ముఖ్య మంత్రి జలగం వెంగళరావు, విద్యా మంత్రి మండలి వెంకట కృష్ణారావు నేతృత్వంలో తెలుగుజాతి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే విధంగా అంతర్జాతీయ తెలుగు మహా సభలకు రూపకల్పన చేసి, తర్వాతి మహా సభలకు మార్గ నిర్దేశనం చేశారనడంలో అతిశయోక్తి ఎంతమాత్రం లేదు. అప్పారావు 1987 లో కలకత్తాలో జరిగిన విశ్వ ఉన్నయన్ సంసద్లో రాష్ట్ర నాట్య సామ్రాట్ బిరుదును, 1990లో హైదరాబాదు యువ కళావాహిని వారిచే నాటక రత్న బిరుదాన్ని, 1992 లో శ్రీకాళహస్తి భరతముని ఆర్ట్స్ అకాడెమీ వారిచే కళారత్న బిరుదాన్ని అందుకున్నారు. భరతముని సంస్కృతంలో వ్రాసిన నాట్య శాస్త్రాన్ని డాక్టర్ పి.ఎస్.ఆర్. అప్పారావు తెలుగు లోకి అనువదించారు. నాట్యంలోని వివిధ అభినయాలపై సవివరంగా ఎన్నో పుస్తకాలు రచించారు. నాట్యంలో శిక్షణ ఇచ్చే గురువులకు, నృత్యం నేర్చుకునే కళాకారులకు అవి ప్రామాణిక పాఠ్య గ్రంధాలుగా గుర్తింపు పొందాయి. అలనాటి నాటక రంగ ప్రముఖుల జీవిత విశేషాలను సేకరించి, గ్రంధస్తం చేశారు. ఎన్నో ప్రభుత్వ, ప్రయివేటు, స్వచ్ఛంద సాంస్కృతిక సంస్థలు ఆయనను గౌరవించి సత్కరించాయి.

# సర్కారు కళాశాలలపై నమ్మకం సన్నగిల్లుతోందా?

ఒకప్పుడు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ లభించాలంటే చాలా కష్టపడాల్సి ఉండేది. కానీ ఇప్పుడు ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలతో ప్రయివేటు, కార్పొరేట్ విద్య అంతకంతకూ పెరుగుతోంది. దీంతో ప్రభుత్వ విద్యాసంస్థల్లో అడ్మిషన్ల సంఖ్య తగ్గుతూ వస్తోంది. పట్టణ ప్రాంతాల్లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లకు కొదవలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కాలేజీల్లోనే ఈ పరిస్థితి ఉంది. అందులో ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లోనే ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అలాగే ప్రభుత్వ రంగంలోని హైస్కూల్స్, జడ్పీ స్కూళ్లతో ప్రభుత్వ కళాశాల మధ్య సమన్వయం కూడా తగ్గిపోతోంది. ఈ ప్రభావం కళాశాలల్లో విద్యార్థులు తగ్గడానికి కారణమవుతోంది. దీంతోపాటు చాలామంది విద్యార్థులు క్రమంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుంచి ప్రయివేటుకు, కార్పొరేట్‌కు ఇంటర్ విద్య నెట్టివేయబడిన పరిస్థితి కనిపిస్తోంది. గ్రామీణ ప్రాంతంలో హైస్కూల్ విద్య వరకు చదివిన విద్యార్థులు, డ్రాపౌట్ అవుతూ ప్రభుత్వ కాలేజీల్లో ఇంటర్ చదవటం లేదు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వచ్చిన వారు కుటుంబ సామాజిక, ఆర్థిక పరిస్థితుల కారణంగా, చాలామంది విద్యార్థులు వారి కుటుంబంలో వారు మాత్రమే ప్రభుత్వ ఇంటర్ పూర్తి చేస్తున్నారు. ఆ తర్వాత వారు ప్రయివేటు కార్పొరేట్ స్కూళ్లవైపు మొగ్గుచూపడం ఎక్కువగా ఉన్నది. దీనికి ఉన్నత విద్యారంగంలో వచ్చిన మార్పులు కూడా ఒక కారణం. నూతన ఆర్థిక విధానాల ప్రభావం కూడా కొంత ప్రభావం చూపింది. కార్పొరేట్ కళాశాలల ప్రచారం వలన ప్రభుత్వ జూనియర్ కళాశాలల మీద తల్లిదండ్రులకు నమ్మకం సన్నగిల్లుతోంది. దీన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. అది చేయకపోవడం వలనే రాష్ట్రంలో పేద, మధ్యతరగతి కుటుంబాల వారు తమ పిల్లల చదువులకు అప్పులు చేసి అవస్తలు పడుతున్నారు. కార్పొరేట్ మాయలో పడి తమ కుటుంబ వార్షికాదాయంలో అత్యధిక డబ్బు చెల్లిస్తూ నష్టపోతున్నారు. ఈ యాజమాన్యాలకు పాలకులతో అత్యంత సన్నిహిత రాజకీయ సంబంధాలు ఉన్నాయి! ప్రభుత్వ విధానాలు నిర్ణయించే ఈ నేతలు ప్రత్యక్షంగా, పరోక్షంగా కార్పొ రేట్, ప్రయివేటు కళాశాలల నిర్వహణలో భాగస్వామ్యమవుతున్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యలో ఇంటర్మీడియెట్ ఒక పెద్ద వ్యాపార వస్తువుగా మారిదంటే దానికి కారణం పాలకుల మద్దతే! దీంతోనే తక్కువ పెట్టుబడితో ఎక్కువ మొత్తం సంపాదించే మార్గంగా కార్పోరేట్ కళాశాలల యాజమాన్యం మారిపో యింది. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థులే 99 శాతం మంది చేరుతున్నారు. ఉన్నత వర్గాల వారు చేరటం లేదు. ఇందులో పౌర సమాజం, ప్రజల భాగస్వామ్యం తగ్గుతోంది. రాష్ట్రంలో గత 2024 –25 విద్యా సంవత్సరంలో సుమారు ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో 9,97,012 పైగా విద్యార్థులు వివిధ మేనేజ్‌మెంట్ల నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో మొత్తం సుమారు 3019 (వివిధ మేనేజ్‌మెంట్‌ల)లో 424 ప్రభుత్వ జూనియర్ కళాశాలల (ప్రస్తుత విద్యా సంవత్సరంలో 440 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు) సుమారు జనరల్, ఒకేషనల్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో కలిపి లక్షా 70 వేల మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. 2024–25 విద్యా సంవత్సరంలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం 9,97,012 మంది వార్షిక పరీక్షలకు హాజరయ్యారు. ప్రభుత్వం విద్యారంగంలో మార్పులు తీసుకురావడం కోసం తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయడం ఆహ్వానించాల్సిన అంశం. రాష్ట్రంలో సుమారు పదిలక్షల మంది విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులతో సంబంధం ఉన్న ఉన్నత విద్యలో కీలకమైన ఇంటర్‌పై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం మంచి విషయం. అయితే ఇంటర్ విద్యను కార్పోరేట్ శక్తుల నుంచి కాపాడి అందరికి అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ కళాశాలలను అభివృద్ధి చేయాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్–475 కమిషన్‌కు పలు సూచనలు చేసింది.అందులో ముఖ్యమైనవి ఏమిటంటే? ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎంపీసీ, బైపీసీ బోధనలో పటిష్ఠమైన ప్రణాళికలుండాలి. సమాజ అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులను, సిలబస్‌ను మార్చాలి. ఒకేషనల్ విద్యలో కొత్త కోర్సులకు ప్రాధాన్యతనివ్వాలి. ఆర్ట్స్ కోర్సులు చదివిన విద్యార్థులకు మంచి భవిష్యత్ అవకాశాలు ఉండే విధంగా సిలబస్‌ను మార్పుచేసి ప్రణాళికలు రూపొందించాలి. కళాశాలలకు లాభార్జన దృష్టితో కాకుండా దీర్ఘకాల సమాజాభివృద్ధి దృష్టితో చూసి నిధులివ్వాలి. రాష్ట్ర బడ్జెట్‌లో పదిహేను శాతం నిధులు కేటాయించాలి. విద్యార్థులకిచ్చే స్కాలర్‌షిప్‌లు ప్రతినెలా అందించాలి. మధ్యాహ్నం భోజన పథకం కూడా ప్రవేశపెట్టాలి. విద్యార్థినీ విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలి. ఇది లేకపోవడం వలన చాలామంది బాలికలు పదోతరగతి వారి గ్రామంలోనే చదువుకొని, ఆ తర్వాత ఉన్నత చదువులు చదవలేక డ్రాపౌట్ అవుతున్న పరిస్థితి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు (కామన్ యూనిఫామ్) ఏకరూపు దుస్తులు పంపిణీ చేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అటెండెన్స్ ప్రతిరోజు వారి తల్లిదండ్రులకు సెల్ ఫోన్‌కు మెసెజ్ ద్వారా పంపించేటట్లు ఆధునిక పరికరాలు అందచేయాలి. విద్యార్థుల ప్రగతి నివేదన రిపోర్టు (పోగ్రెస్ కార్డు) ప్రతినెలా తల్లిదండ్రులకు ఇవ్వాలి. కళాశాల అధ్యాపకుల్ని ప్రభుత్వ యాజమాన్యంలోని హైస్కూళ్లకు నోడల్ ఆఫీసర్‌గా కేటాయించాలి. హైస్కూల్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులతో సమన్వయంగా ఉండాలి. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి హైస్కూల్ కళాశాల మధ్య సమన్వయం పెంచుకుని, వివిధ రకాలైన యాక్టివిటీస్ సంబంధిత జూనియర్ కళాశాల నుంచి పదోతరగతి విద్యార్థులకు పరిచయం చేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి గురించి అయా నియోజకవర్గం ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మూడునెలలకు ఒకసారి సమీక్షా సమావేశం నిర్వహించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల మానసిక, శారీరక వికాశానికి తరచుగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు నిర్వహించాలి. జిల్లాలో ఇంటర్ విద్యను పర్యవేక్షించడానికి 26 మంది డి.ఐ.ఇ.ఓ. (డిస్ట్రిక్ట్ ఇంటర్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్) పోస్టులను మంజూరు చేసి వెంటనే భర్తీ చేయాలి.రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుమారు 36 జూనియర్ కళాశాలలకు ప్రిన్సిపాల్ అండ్ టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల్ని కేటాయించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో తాత్కాలిక లేదా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కాకుండా శాశ్వత ప్రాతిపదికన నియామకాలు ఉండాలి. క్రమబద్ధీకరణ కాకుండా ఆగిపోయిన ఒకేషనల్ కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరించాలి. గెస్ట్ ఫ్యాకల్టీకి రెమ్యునరేషన్ పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలి. ప్రతి జూనియర్ కళాశాలలో స్వీపర్, స్కావెంజర్‌ను నియమించాలి. ప్రతి కళా శాలలో విద్యార్థినీ, విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం కల్పించాలి. ప్రహరీ, గేటు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎంసెట్ మొదలగు కోర్సులకు సరైన విధంగా నిర్వహించాలి.ప్రభుత్వ ఇంటర్ విద్య సమూల ప్రక్షాళన జరగాలంటే, విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య పెరగాలంటే ప్రభుత్వం ఈ సూచనల్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది.

# సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో డ్రైవర్స్ భారీ ర్యాలీ

## మద్దూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా




**మద్దూర్ జులై 1 :** ఆటో డ్రైవర్ సంక్షేమాన్ని కాపాడేందుకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ హామీ మేరకు 12వేలు అర్థిక భృతి ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారము రోజు మద్దూరులో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ధర్నా కార్యక్రమానికి తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్ , రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ ముఖ్య వక్తలుగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం వలన ఆటో డ్రైవర్స్ తీవ్ర నష్టపోతున్నారని ఆటో డ్రైవర్స్ కు ప్రభుత్వ హామీ మేరకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక భృతి అందివ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల వల్ల ఆటోల ద్వారా వచ్చే సంపాదన కుటుంబ పోషణకు సరిపోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస అవసరాలు తీర్చుకోలేని దుస్థితిలో ఆటో డ్రైవర్స్ ఉన్నారని అన్నారు. ఆర్టిఓ అధికారుల ,పోలీసు అధికారుల వేధింపులు, ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల వేధింపులను ఆపాలని ఉన్నారు ఆటో డ్రైవర్స్ కు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు .థర్డ్ పార్టీ ఫైనాన్స్ను ప్రభుత్వమే చెల్లించాలన్నారు. రోజు మొత్తంగా కష్టపడ్డ 500 నుండి 600 వరకు కూడా రావని ఆవేదన వ్యక్తం చేశారు ఇక ఆరోజు పోలీసుల కంట్లో పడి చలాన్ వేస్తే తీరని నష్టం ఏర్పడుతుందన్నారు. ఆర్టీఓ,పోలిస్ వేధింపులు ఆపాలని కోరారు. అంతకుముందు బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ మీదుగా రావులపల్లి రోడ్డు మీదుగా తాసిల్దార్ కార్యాలయం కు చేరుకున్నారు ఈ ధర్నా కార్యక్రమానికి టిఆర్ఎస్ మండల నాయకులు గోపాల్ రాములు మద్దతు తెలిపి మాట్లాడారు సిఐటియు నాయకులు మహమ్మద్ అలీ, శ్రీనివాస్,డివైఎఫ్ఐ నాయకులు సాధు మద్దత్తుగా మాట్లాడారు అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రాన్ని మద్దూరు తాసిల్దార్ మహేష్ కుమార్ గౌడ్ గారికి అందజేశారు.ఈ ధర్నాలో ఆటో యూనియన్ నాయకులు మసాన్ కనకయ్య సూరి,బస్వరాజ్ , శివభాస్కర్, హన్మంతు,ఆరిఫ్ వ్యవసాయకార్మికసంఘం నాయకులు శివకుమార్, హన్మంతుతదితరులు పాల్గొన్నారు.

# కుల వృత్తులపై కార్పొరేట్ కత్తి

కార్పొరేట్ బ్రాండ్ల మాయలో కనుమరుగవుతున్న సంప్రదాయ కుల వృత్తులు
కుల వృత్తికి గౌరవం అనే భావన మసకబారుతోంది
బ్రాండెడ్ బిజినెస్ విస్తరణతో సంప్రదాయ సేవా కుల వృత్తులు కనుమరుగవుతున్నాయి
ఇది కేవలం ఉపాధి విషయంలోనే కాదు
నైపుణ్యాన్నీ, సంస్కృతిని, సమాజ నిర్మాణాన్ని వెక్కిరించే వాస్తవంగా మారుతుంది



**అనంతపూర్, జూలై 01( ప్రభాత సూర్య )** ఒక సమాజం శాశ్వతంగా నిలబడాలంటే, రెండు మూలాధారాలు అవసరం ఒకటి విలువలు రెండోది కుల వృత్తులు. భారత దేశ గ్రామీణ నిర్మాణంలో ఈ రెండూ కలిసి పోయిన జీవనతంత్రం. ప్రతి కులానికి ఒక వృత్తి %-% ప్రతి వృత్తికి ఒక గౌరవం అన్న తత్వం శతాబ్దాలుగా గ్రామ జీవనశైలికి ఊపిరిలా వుంది కానీ తాజాగా %-% కార్పొరేట్ విస్తరణ, బ్రాండెడ్ మార్కెటింగ్, గ్లోబల్ ఫ్యాషన్ కల్చర్ %-% ఈ మూడు కలిసీ సంప్రదాయ వృత్తుల మెడపై కత్తిగా మారాయి. ఇది కేవలం ఆర్థికంగా కాదు %-% సామాజిక నిర్మాణం, వారసత్వ కళలు, కుటుంబ జీవన విధానాలపై ప్రబలమైన ప్రభావాన్ని చూపుతున్నాయి

**నల్గొండ జిల్లా హాలియాలో నాయీబ్రాహ్మణుల ధర్నా**

ఇటీవల నల్గొండ జిల్లా హాలియా మండల కేంద్రంలో ఓ కార్పొరేట్ సెలూన్ ప్రారంభానికి వ్యతిరేకంగా స్థానిక నాయీబ్రాహ్మణులు 45 రోజులుగా శాంతియుతంగా ధర్నా చేస్తున్నారు. ఇది ఒక్క వారికి సంబంధించిన విషయం మాత్రమే కాదు %-% ఇది గ్రామీణ జీవన విధానానికి అన్ని కుల వృత్తులకు వారి అస్తిత్వానికి సంబంధించినది..

గతంలోనూ నల్గొండ జిల్లా కేంద్రంలో బ్రాండెడ్ సెలూన్లకు వ్యతిరేకంగా చేసిన పోరాటం ఫలించలేదు.

ఇప్పుడు అదే కత్తి మండల కేంద్రాలకు గ్రామాలలో కూడా చొచ్చుకెళ్తోంది.

కార్పొరేట్ సెలూన్ల వల్ల స్థానిక సెలూన్లు మూత పడుతూ, నాయీబ్రాహ్మణులు ఉపాధి కోల్పోతున్నారు.

ఇది ఒక్క నాయి బ్రాహ్మణుల, నల్గొండ జిల్లా సమస్య మాత్రమే కాదు తెలుగు రాష్ట్రాలలో ప్రతీ జిల్లా మండల కేంద్రాల్లో అన్నీ కుల వృత్తుల వారికి ఈ పరిస్థితి వుంది ..

**గణాంకాలు చెబుతున్న వాస్తవం**

తెలుగు రాష్ట్రాలలో ప్రతీ గ్రామంలో సగటున 3%-%4 నాయీబ్రాహ్మణ కుటుంబాలు వారి వృత్తి ఆధారంగా జీవించేవి ఉన్నాయి కానీ తాజాగా, తెలుగు రాష్ట్రాలలో వివిధ మండలాల్లో ఒక్కో ప్రాంతంలో 2%-%3 బ్రాండెడ్ సెలూన్లు, 1%-%2 బ్యూటీ పార్లర్లు పెరగడం వల్ల స్థానిక వృత్తిదారుల ఆదాయం 50%కు తగ్గినట్లు నాయీ సంఘాలు చెబుతున్నాయి. తెలుగు రాష్ట్రాలలో సుమారు ఐదు నుంచి ఆరు లక్షల మంది నాయీబ్రాహ్మణులు ప్రత్యక్షంగా, ఒకటి నుండి రెండు లక్షమందికిపైగా పరోక్షంగా సెలూన్ సేవలపై ఆధారపడుతున్నారు.

ఇదే తరహాలో దేశవ్యాప్తంగా 1.2 కోట్లు పైగా సంప్రదాయ వృత్తిదారులు నష్టాల్లో ఉన్నారు

**కుల వృత్తులు - సేవా ధర్మానికి నిదర్శనాలు**

నాయీబ్రాహ్మణులు పండుగల సమయంలో అర్ధరాత్రివరకు సేవలందించే వృత్తి సంస్కృతి కలిగినవారు. శుభకార్యాలకు వీరి అవసరం అత్యంత ప్రాధాన్యత. ప్రతీ ఇంట్లో జరిగే మంచికి చెడుకు అన్నిటికీ వీరి అవసరం వుంటుంది ఇది తరతరాలుగా వస్తున్న అనవాయితీ

కమ్మరులు - బంగారానికి కళాత్మక రూపం ఇచ్చేవారు. ఒక్కో ఆభరణాన్ని రోజుల తరబడి చెక్కేవారు. కానీ ఇప్పుడు బ్రాండెడ్ జ్యువెలరీ షాపుల ఈ ఏం ఐ ఆఫర్లు, సినీ సెలబ్రిటీలు ప్రచారం వంటి వాటి వలన . వీరికి ఉపాధి కష్టంగా మారింది ఇంకా చేనేత వృత్తుల వారు ఇంకా ఎన్నో కుల వృత్తుల వారు కార్పొరేట్ మార్కెట్ల మాయకు ఉపాధి కోల్పోతున్నారు ఇవి వారి అస్థిత్వాన్నే ప్రమాదంలో పడేశాయి ఇది కేవలం ఆర్థిక పరమైన పోటీ మాత్రమే కాదు. ఇది ఒక వ్యవస్థ విచ్ఛిన్నం. కార్పొరేట్ విస్తరణలో గ్రామీణ నైపుణ్యాలను పరిగణనలోకి తీసుకోకపోతే, మనం పది ఏళ్లలో శతాబ్దాల వారసత్వాన్ని కోల్పోతాం."

స్థానిక వృత్తులను పరిరక్షించేందుకు ప్రత్యేక జాబితా, మార్కెట్ లింకేజులు, ఈ కామర్స్ మార్కెట్ వంటివి అవసరం. డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా అన్న పేర్లు ఉన్నా... వీటిని గ్రామీణ సంప్రదాయ వృత్తులకు అన్వయించడంలో ప్రభుత్వం విఫలమవుతోంది."

**పరిష్కార మార్గాలు - ప్రభుత్వం, సమాజం తీసుకోవాల్సిన చర్యలు**

స్థానిక వృత్తుల కోసం రిజర్వేషన్ స్ట్రాటజీ అమలు చేయాలి మునిసిపాలిటీలలో, మండల పరిధిలో కార్పొరేట్ సంస్థలకు లైసెన్సులు ఇచ్చే ముందు, స్థానిక వృత్తులపై సోషియో-ఎకనామిక్ ఇంపాక్ట్ అసెస్మెంట్ తప్పనిసరిగా చేయాలి.

**గ్రామీణ బ్రాండ్ల అభివృద్ధి**

మేడ్ఇన్ విలేజ్", "ప్యూర్ స్కిల్ సర్వీస్ " గోల్డ్ బై హ్యాండ్ వంటి బ్రాండ్లు తీసుకురావాలి.

నాబార్డ్, ఏం స్ ఏం ఈ, కె వి ఐ సి వంటి సంస్థలు గ్రామీణ వృత్తిదారులకు మౌలిక సదుపాయాలకు, బ్రాండింగ్ మద్దతు అందించాలి.

నైపుణ్య శిక్షణ , డిజిటల్ పరిజ్ఞానం

నూతన పరికరాలు, సాంకేతికత,సోషల్ మీడియా మార్కెటింగ్, డిజిటల్ మార్కెటింగ్ వంటి అంశాల్లో వృత్తిదారులకు శిక్షణ ఇవ్వాలి.

ఈ కామర్స్ ద్వారా దేశవాళీ సేవలకు మార్కెట్ కలిపే అవకాశాలు అందించాలి.

గ్రామీణ సేవలకు గౌరవ పునరుద్ధరణ

పాఠశాల స్థాయిలోనే సంప్రదాయ వృత్తులపై అవగాహన కల్పించాలి.

గ్రామ పంచాయతీల నుంచే స్థానిక సేవల ప్రోత్సాహానికి ప్రణాళిక రూపొందించాలి.

ముఖ్యంగా - అభివృద్ధికి సమతుల్యత అవసరం

కార్పొరేట్ సంస్థలు దేశ ఆర్థిక వ్యవస్థలో భాగం కావచ్చు. కానీ వాటి అభివృద్ధి %-% సంప్రదాయ వృత్తులను తుడిచిపెట్టేలా ఉంటే, అది సమతుల అభివృద్ధి కాదు.

45 రోజుల నాయీబ్రాహ్మణుల ధర్నా %-% ఇది కేవలం ఉపాధి కోల్పోయిన ఆవేదన కాదు... మౌనంగా ఉండి పోయిన వ్యవస్థపై ఒక గళం.

**అభివృద్ధి కావాలి కానీ అస్థిత్వాన్ని కోల్పోయే అభివృద్ధి కాదు**

బ్రాండ్లు కావాలి కానీ బ్రతుకులను మింగే బ్రాండ్లు కావు! నవీనత కావాలి కానీ నైపుణ్యాన్ని నిర్వీర్యం చేసే నూతనత కాదు!

గ్రామీణ జీవనాన్ని రక్షించడమే అసలైన జాతీయ అభివృద్ధి. పాత కుల వృత్తుల పునరుజ్జీవనమే - భవిష్యత్తు భారత నిర్మాణానికి అసలైన పెట్టుబడి.

ఇప్పటికైనా ప్రభుత్వాలు, సమాజం స్పందించకపోతే రేపటి మన గ్రామాలు, మన కళలు, మన వృత్తులు బ్రాండ్ల నీడల్లో కనుమరుగైపోవడం ఖాయం

జి . అజయ్ కుమార్
సామాజిక విశ్లేషకులు

# అమ్మ జన్మనిస్తే.. వైద్యుడు పునర్జన్మ ఇస్తారు:

డాక్టర్ చినుకని శివప్రసాద్

అంతర్జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న డాక్టర్ చినుకని శివప్రసాద్



**చౌటుప్పల్, జూన్ 01( ప్రభాత సూర్య):** అమ్మ జన్మనిస్తే, వైద్యులు పునర్జన్మ ఇస్తారని తెలంగాణ హెూమియో డాక్టర్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని చోటా స్కూల్ లో అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ హెూమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకని శివప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. సమాజంలో వైద్యుడు యొక్క పాత్ర కీలకం అని అన్నారు. విద్యార్థులను మరింత మందిని వైద్యులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయలది అని సూచించారు. సహస్ర ఫౌండేషన్ తరుపున పిల్లలందరి భవిష్యత్తులో తోడుగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆయాకి ఉచిత వైద్యం అందజెస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ క్రాంతి, ఫౌండేషన్ సభ్యులు మలిగే ఉదయ్ పాల్గొన్నారు.

# తంగడపల్లి శాలివాహన సంఘం నూతన ఉపాధ్యాక్షులు గా ఎన్నికైన సిలివేరు చంద్రకాంత్



**సూర్య చౌటుప్పల్ ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి శాలివాహన సంఘం నూతన ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సిలివేరు చంద్రకాంత్

# రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డైరీల పంపిణీ

దాతలు అందించిన సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలి

ప్రధానోపాధ్యాయులు- ఉష






**సంస్థాన్ నారాయణపురం, జూలై 01( ప్రభాత సూర్య):** దాతలు అందించిన సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష తెలిపారు. హైదరాబాదుకు చెందిన రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డైరీలు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ, రిలయబుల్ ట్రస్టు బహుకరించిన డైరీలో విద్యార్థుల రోజువారీ హాజరును, హెూంవర్క్, దినచర్య వివరాలను నమోదు చేయనున్నట్టు చెప్పారు. తల్లిదండ్రులు ప్రతిరోజు విద్యార్థుల డైరీ ని పరిశీలించాలని కోరారు. డైరీలో నమోదు చేసిన ప్రకారం విద్యార్థులతో ఇంటి వద్ద హెూంవర్క్ చేయించాలని పాఠాలు చదివించాలని సూచించారు దీనివల్ల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని వివరించారు. తమ పాఠశాలకు సహకారం అందించిన రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ తుపాకుల రవికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయునులు లలిత, రమాదేవి, వాణిశ్రీ, మణి, ప్రేమలత, రేష్మా బేగం, సబిత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# రేణివట్ల గ్రామ అభివృద్ధిని అడ్డుకోవద్దు కాంగ్రెస్ నాయకులు



**మద్దూర్, జూలై 1: (ప్రభాత సూర్య ప్రతినిధి)** మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలోని రేణివట్ల అభివృద్ధికి కొంతమంది అడ్డుకుంటున్నారని మంగళవారం రోజు కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అభివృద్ధి చేస్తుంటే దానిని ఓర్వలేక కొంతమంది నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక అడ్డంకులు తీసుకురావాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అలాంటివి మానుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడి సహకరించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. గ్రామంలో రోడ్డు వెడల్పు సంబంధించి ఎంతోమంది స్వచ్ఛందంగా వారి ఇండ్లని వారే రోడ్డుకు తొలగించుకున్నారు దాదాపుగా 40 మంది ముందుకు వచ్చి ఊరు అభివృద్ధి కోసం మేము ఎంతవరకైనా సహకరిస్తామని వారు తెలియజేశారు. ఒకరిద్దరి ఇష్టం లేకపోవడంతో వారిని ముందుకు తీసుకువచ్చి రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అన్నారు ముఖ్యంగా మద్దూర్ మున్సిపాలిటీకి ఒక కోటి 40 లక్షల రూపాయల నిధులు మంజూరు కావడంతో అభివృద్ధి చేసుకోవాలని ప్రతి ఒక్కరిని పేరుపేరునా అడుగుతున్నామని ఈ సందర్భంగా వారున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, యాసీన్, తదితర నాయకులు పాల్గొన్నారు

# ఖబర్ధార్ ఆపరేషన్ ఖగార్..!

సంస్థాన్ నారాయణపూర్, జూలై 01(క్రైమ్ మిర్రర్):
ఇది మా భూమి ఈ నేలలో మేము నడిచిన ప్రతి అడుగు ,
ప్రకృతికే వన్నె తెచ్చింది.
మేము అడవికి పుట్టకపోవచ్చు ,
మా గళం పలికిన స్వరం అడవి రక్షణ కొరకు పలికిన స్వరం.
మా శిరస్సులు దిగులుగా వంగినప్పుడు ,
ఈ అడవి గాలే మా ఊపిరై నిటారుగా నిలబెట్టింది.
కార్పొరేట్లకు కాపు కాయడానికి వచ్చిన పోలీసులు ,
మా హృదయాలపై కాలు బూట్లతో తన్నారు.
కానీ మా స్వభావంలో మార్పు రాలేదు.
మాది మట్టి మనుషుల మానవ స్వభావం.
కార్పొరేటు ప్రపంచం ఖనిజాలను తొవ్వగలదు ,
మానవ విలువలను కొనగలదా ?
ఇది మాభూమి, మా హక్కు.
మేము ఇప్పుడిప్పుడే నిద్ర లేస్తున్నాం.
కార్పొరేట్ ప్రపంచం మా కళలపై మట్టి కొడుతుంటే.
మేము ఓడిపోయేవాళ్ళం కాదు , దిగాజారిపోయేవాళ్ళం అంతకన్నా కాదు.
మేము తరతరాల భారతీయ సంస్కృతిని కాపాడుతున్న అడవి బిడ్డలం.
ఈ దేశ మూలవాసులం మేము ఆదివాసులం.



గుండమల్ల సత్యనారాయణ
8919998619

# ఆర్టీసీ కార్మికులకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్.. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**తుర్కయంజాల్, జులై 1, ప్రభాత సూర్య :** ఆర్టీసీ కార్మికులకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూరులో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల భవనానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితో కలిసి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రేవంత్ సర్కార్ ఏర్పడ్డాక ఆర్టీసీ అభివృద్ధి కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామన్నారు. మహిళలకు బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం తమ ప్రభుత్వ ఘనత అని పునరుద్ఘాటించారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సౌకర్యార్థం భవనం నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. స్థలం విషయంలో ఎవరికైనా భూ పత్రాలు ఉంటే తమను సంప్రదించాలని సూచించారు. నగరానికి అతి చేరువలో ఈ భవన నిర్మాణం చేసుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ పేదల సర్కార్ అని అన్నారు. పేదల అభ్యున్నతే ధ్యేయంగా రేవంత్ సర్కార్ ముందుకు వెళ్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జోరుగా కొనసాగుతోందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కర్ చారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, వేముల అమరేందర్ రెడ్డి, కొత్తకూర్మ మంగమ్మ శివకుమార్,కంబాలపల్లి ధన్‌రాజ్, బండారి బాలరాజు, కాకుమాను సునీల్, వంగేటి గోపాల్ రెడ్డి, గుత్తా వెంకటరెడ్డి, వద్దిగళ్ల బాబు, బొక్క రవీందర్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, వాసు,మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి,ఆర్ఒ శ్రీనివాస్,డీఈ భిక్షపతి, ఏఈ చంద్రశేఖర్,శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్తకుర్మ సత్తయ్య జన్మదిన వేడుకలు

కొత్తకుర్మ సత్తయ్య జన్మదినం సందర్భంగా పుస్తకాల పంపిణీ



**తుర్కయంజాల్, జూలై 01, ప్రభాత సూర్య:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కమ్మగూడ లో ఉన్న ఎం.పి.పి.ఎస్ శ్రీ శ్రీ నగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో టీజీకాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య జన్మదినం సందర్భంగా పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు కొత్తకుర్మ తిలక్ పాల్గొని విద్యార్థులకు నోట్‌బుక్స్ మరియు పాఠశాల కోసం సౌండ్ బాక్స్‌ను అందజేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా, ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కొత్తకుర్మ తిలక్ ని శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ కాంగ్రెస్ నాయకుడు మేతరీ శంకర్, పాఠశాల ఉపాధ్యాయులు, అభిమానులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వద్దు మట్టి విగ్రహాలు ముద్దు



**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ఆరెగూడెం గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు రిహాబిలేషన్ ఆఫ్ గౌతమ బుద్ధ చక్రవర్తి సొసైటీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రసాయన విగ్రహాలు వద్దు మట్టి విగ్రహాలు ముద్దు అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు సొసైటీ సభ్యులు ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు కట్టెకోల వెంకటేశ్వర్లు మండల తహసీల్దారు ఓరుగంటి వెంకటేశ్వర్లు రియల్ ఎస్టేట్ సంఘం మండల అధ్యక్షులు తెల్లగొర్ల లింగస్వామి అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అవుట మధు ఖమ్మం కబడ్డీ కోచ్ మహేశ్వర నాగేశ్వరరావు చిలకల వెంకయ్య చంద్రయ్య స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని యువకుడు ఆత్మహత్య



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** గుర్తుతెలియని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. హిమాయత్ సాగర్ లేక్ సిబ్బంది ఈ ఘటనను గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారాన్ని అందుకున్న వెంటనే రాజేంద్రనగర్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో మృతుడిని ముఖేష్ గా గుర్తించారు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బైరాగిగూడ డబుల్ బెడ్ రూంలలో నివసిస్తున్న వారి సమస్యలను పరిష్కరించాలి

## ఎమ్మెల్యేను కోరిన కాలనీవాసులు



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బైరాగిగూడలో డబుల్ బెడ్ రూం ఇళ్లలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కాలనీవాసులు కోరారు. బైరాగిగూడలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసం ఉంటున్న ప్రజలు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు హరీష్ గౌడ్ సహకారంతో స్థానిక రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ను కలిసి వారి సమస్యలు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే పరిష్కరిస్తామని, నిరుపేదలను ఎవరైనా ఇబ్బంది పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకొని, క్రిమినల్ కేసులు సైతం పెడతామని హామీ ఇచ్చారు. వారి ప్రధాన సమస్య, వారికి ఇచ్చిన ఇండ్లను అద్దెకు ఇస్తే.. పట్టాలు క్యాన్సిల్ చేసి, ఖాళీ చేయిస్తామని డబ్బులు గుంజడం కోసం కొంతమంది ప్రయత్నిస్తున్నట్టు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. పొట్టకూటి కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ప్రభుత్వ ఇళ్లలో ఉంటున్న ఇలాంటి నిరుపేదలను స్వార్థం కోసం బ్లాక్ మెయిల్ చేస్తూ.. పత్రికలను అడ్డం పెట్టుకొని డబ్బులకు డబ్బులు వసూలు చేస్తున్న ముఠాకు ఎవరు సహకరించవద్దని ఇళ్లలో నివసిస్తున్న నిరుపేదలు వేడుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ నిరుపేదలకు అండగా, బాసటగా నిలిచి వారిని బ్లాక్ మెయిలింగ్ చేస్తున్న వారికి సహకరించవద్దని విజ్ఞప్తి చేశారు.

# బీజేఎంసీలో పారిశుద్ధ్య నిర్వాహణలో ప్రజలను భాగస్వామ్యం చేస్తాం




16వ




**కార్పోరేషన్ కమీషనర్ శరత్ చంద్ర**

**గండిపేట్, : సూర్య ప్రతినిధి** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వాహణకు ప్రత్యేకంగా ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని కార్పోరేషన్ కమీషనర్ శరత్ చంద్ర అన్నారు. కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు వంద రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పోరేషన్ పరిధిలో డివిజన్ లోని లక్ష్మి నగర్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికారక చెత్తపై కాలనీ ప్రజలకు కమీషనర్ శరత్ చంద్ర అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. 18వ డివిజన్ లో ఎస్ఎంఆర్ అపార్ట్మెంట్ దగ్గర నాలాను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. స్థానికంగా పారిశుద్ధ్య నిర్వాహణలో ప్రజలను భాగస్వాములు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, ఏఈఈ వీ.రాజ్ కుమార్, ఐసీ ఎస్ఐజీ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్ సాయి బాబా, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి : ఆశావర్కర్లు



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాజేంద్రనగర్ మండల సబిత లక్ష్మీ రాణి అన్నారు. ఈ నెల 9 వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో ఆశావర్కర్లు పాల్గొంటారని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేఖ శ్రీ కు సమ్మె నోటీస్ ఇచ్చారు. అనంతరం తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. ఈనెల 9 వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో ఆశ వర్కర్స్ పాల్గొంటారని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేఖ శ్రీకి సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాజేంద్రనగర్ మండల సబిత, లక్ష్మీ రాణి అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. ఆశా వర్కర్స్ కు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని, ఫిక్స్ వేతనం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఆశ వర్కర్స్ ని మూడో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆన్లైన్ పని కోసం ఆశ వర్కర్స్ కి లాప్టాప్ లో ఇంటర్నెట్ వసతి ప్రభుత్వమే కల్పించి శిక్షణ ఇవ్వాలన్నారు. పీహెచ్సీ ప్రభుత్వాసుపత్రిలో విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం రూ.10 లక్షల రూపాయలు కల్పించాలన్నారు. ఈ మధ్యకాలం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా పాత కార్మిక 29 చట్టాలను మార్చి కార్మికులకు ఉపయోగపడే విధంగా అందుబాటులో సవరణ చేయాలి. వీటి సమస్యల పరిష్కారం కోసం ఈ సమ్మెలో ఆశ కార్మికులందరూ పాల్గొంటారని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అస్మా బేగం, తపస్సు జుబేరియా బేగం, నాసియా, రైసా, బేగంవీణ, సరస్వతి, విజయలక్ష్మి, హైమావతి, వీరమణి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల ఎప్పుడు??

-రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు ఇంతవరకు విడుదల చేయని రాష్ట్ర ప్రభుత్వం?

-రియంబర్స్మెంట్ పడక విద్యార్థులు కోర్సు పూర్తయిన పెండింగ్లో ఉన్న సర్టిఫికెట్లు

-విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చిన సర్టిఫికెట్ లేక ఉద్యోగాలు వదిలేసుకుంటున్న విద్యార్థులు

-రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 4200 కోట్ల రూపాయల ఫీజులు బకాయిలు విడుదల చేయాలి

-పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలి


-రేపటి నుంచి జిల్లా వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పిలుపు

-ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి




**అనంతపురం అర్బన్, జూలై 01( ప్రభాత సూర్య ):** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు వసతి దీవెన బకాయిలు 4200 కోట్లు విడుదల చేయాలని పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నేరం రాజశేఖర్ రెడ్డి భవనం నందు పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 4200 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు, కూటమి ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు రేపటి నుంచి జిల్లా వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగలం పాదయాత్రలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజులలోపే విద్యార్థుల కష్టాలు తీరుస్తాము విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు విడుదల చేస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంవత్సరం పరిపాలన బాగా జరిగిందని సంబరాలు చేసుకుంటున్నారు తప్ప విద్యార్థుల ఇబ్బందులు పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మొదటిలో విద్యార్థులకు కావాల్సింది 4200 కోట్ల రూపాయలు అయితే 600 కోట్లు మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు బడ్జెట్ సమావేశాలలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలకు 2600 కోట్లు కేటాయిస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వం నాయకులు సంబరాలు జరుపుకున్నారు కానీ నేటికీ 2600 కోట్ల రూపాయల డబ్బులు విద్యార్థుల ఖాతాలలో జమ కాలేదని పేర్కొన్నారు. కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమైన తప్ప విద్యార్థుల ఖాతాలలో డబ్బులు జమ కాలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులు తమ కోర్స్ పూర్తిచేసుకుని ఫీజియంబర్స్మెంట్ అందక సర్టిఫికెట్లు కళాశాలలోని ఉండిపోవడం వలన విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చినా కూడా వారు ఉద్యోగాలకు వెళ్లలేక వదులుకోవాల్సిన పరిస్థితి ఈ రాష్ట్రంలో వచ్చిందని తెలిపారు.. కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందక ఉన్నత చదువులకు వెళ్లలేక కూలీనాలీ పనులు చేసుకోవాల్సిన పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందన్నారు.. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు జీవో నెంబర్ 77 వల్ల ఉన్నత చదువులు చదవాలనుకుంటున్న విద్యార్థుల ఆశలు ఆవిరవుతున్నాయని పేర్కొన్నారు గతంలో పీజీ చదివే ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం వర్తింపజేసేది కానీ జీవో నెంబర్ 77 తీసుకువచ్చి కేవలం ప్రభుత్వ విద్యాసంస్థలో చదివే వారికి మాత్రమే ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపజేయడం జరుగుతోంది దానివల్ల చాలామంది ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని పేర్కొన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 4600 కోట్లు విడుదల చేయాలని పిజి విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ జిల్లా సహాయ కార్యదర్శి సమీర్ నాయకులు బాబ్జాన్ మణి హుక్బల్ అభి మన్సూర్ ఆఫ్ న్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ మెడికల్ ఆఫీసర్ కు సమ్మె నోటీసు




**మర్రిగూడ, ప్రభాత సూర్య :** మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాలినికి సమ్మె నోటీసు అందజేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 11 కేంద్ర కార్మిక సంఘాలు జూలై 9న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్టు తెలిపారు. అన్ని కార్మికులు ఈ సమ్మెలో భాగస్వాములు కావాలని, దీన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి వసంతతో పాటు మరికొంతమంది యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను సహించేది లేదు

### టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్

**గండిపేట్, : సూర్య ప్రతినిధి** మణికొండ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను సహించేది లేదని టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్ అన్నారు. మంగళవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురికాలనీలో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా సంతోష్ సింగ్ మాట్లాడుతూ.. హెచ్ఎండీఏ అనుమతి లేకుండా చిత్రపురిలో అక్రమంగా రోడ్డు మీద, బఫర్ ప్రాంతాల్లో ఆరు రో హౌస్ లు నిర్మించగా, తెలంగాణ ఉన్నత న్యాయస్థానం రిట్– 4851/21 ఆదేశాల మేరకు గతంలో నాలుగు రో హౌస్ లను కూల్చినట్లు తెలిపారు. మరో రెండు రో హౌస్ లను హైడ్రా ఆదేశాల మేరకు మణికొండ మున్సిపాలిటీ కూల్చడం జరిగిందన్నారు. ఇంకా ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు చేస్తే తన దృష్టికి తేవాలని, కూల్చివేస్తామని హెచ్చరించారు.




## తిరుమలహిల్స్ పార్కును అభివృద్ధి చేయాలి

### మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** మణికొండ మున్సిపాలిటీలో గల తిరుమల హిల్స్ పార్కును అభివృద్ధి చేయాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ అన్నారు. ఆ కాలనీవాసుల కోరిక మేరకు ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు అందరూ మున్సిపాలిటీలో ఇతర పార్కులను అభివృద్ధి పరిచిన విధంగానే ఈ పార్కును కూడా అభివృద్ధి చేయడంలో సహకరించాలని కోరారు. ఈ మేరకు కస్తూరి నరేందర్ సానుకూలంగా స్పందిస్తూ అధికారులతో మాట్లాడి తిరుమల హిల్స్ పార్కును కూడా ఇతర పార్కులతో సమానంగా ఒక ప్రణాళికతో అభివృద్ధి పరచే విధంగా కృషి చేస్తారని హామీ ఇచ్చారు. అనంతరం తిరుమల హిల్స్ కాలనీ వాసులతో కలిసి ఇటీవల అభివృద్ధి చేసిన అల్కాపూర్ లో గల పార్క్ వన్ ను సందర్శించి అక్కడ జరిగిన అభివృద్ధిని చూసి వారూ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్, కాలనీ సభ్యులు డాక్టర్ అవినాష్, భారత్, శ్రీనివాస్ రావు, కాంతారావు, అనురాధ, సుభాష్, నారాయణ, రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తికి సబ్ రిజిస్టర్ నూతన కార్యాలయం. రెవెన్యూ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

సబ్ రిజిస్టర్ కార్యాలయ నిర్మాణం పై వినతి పత్రం

సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో జీవో జారీ విడుదల చేయనున్నట్లు హామీ


వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి..



**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి..** మంగళవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా కలిశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే వనపర్తి జిల్లా కేంద్రంలో సబ్ రిజిస్టర్ కార్యాలయా నూతన భవన నిర్మాణం పై వినతి పత్రం సమర్పించడంతో .. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే భవన నిర్మాణాలకు సంబంధించిన జీవో విడుదల చేయనున్నట్లు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి హృదయపూర్వక కృతజ్ఞతలు ఎమ్మెల్యే తెలిపారు

## పాఠశాల ఆవరణలో మందు సీసాలు..

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అధికారులపై ఆగ్రహం



**మర్రిగూడ, ప్రభాత సూర్య :** మర్రిగూడ మండలం యర్రగండ్లపల్లి గ్రామంలో రాత్రిపూట పాఠశాల ఆవరణలో కొంతమంది యువకులు మద్యం తాగి బాటిల్స్ అక్కడే వదిలివెళ్ళడం స్థానికులకు ఇబ్బందులు కలగజేస్తున్నారు. యర్రగండపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో మద్యం సీసాలు, పగలగొట్టడం, కనిపించడం వల్ల పాఠశాల వద్దకు వచ్చే విద్యార్థులు, వాకింగ్‌కి వచ్చే ప్రజలకు ప్రమాదకరంగా మారాయి. ఈ దృశ్యాలను కొంతమంది తమ సెల్‌ఫోన్లలో బంధించి సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ ఘటన విషయం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి వెళ్లడంతో, ఆయన స్థానిక పోలీసు అధికారులను పిలిచి ఇక్కడ మద్యం తాగిన వ్యక్తులను గుర్తించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు తిరిగి జరగకుండా పాఠశాల పరిసరాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామంలో బెల్ట్ షాపులను తొలగించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, నిర్దేశిత ప్రాంతాల్లో నిఘా పెట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుంది

### డీఈవో సత్యనారాయణ



**సంస్థాన్ నారాయణపూర%శీ%, జూలై 01( ప్రభాత సూర్య):** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని డీఈవో సత్యనారాయణ అన్నారు. సోమవారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని గుజ్జ, మల్లారెడ్డిగూడెం, షేరిగూడెం, కంకణాలగూడెం ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకొని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జులై 5వ తేదీన జరిగే ఆసుపత్రుల సర్వేను జయప్రదం చేయండి

### పాలడుగు ప్రభావతి



**ప్రభాత సూర్య మర్రిగూడ:** మర్రిగూడ మండలం కేంద్ర లో రాజపేట తండా గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం రోజున ఐ ద్వ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ : ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని మందుల కొరత: వైద్యుల కొరత తీర్చాలని పిహెచ్సి స్థాయిలో ఉన్న సమస్యలను వెలికి తీయడానికి ఐద్వా ఆధ్వర్యంలో ఈనెల 5వ తారీఖున జిల్లా వ్యాప్తంగా ఒకరోజు సమగ్ర సర్వే నిర్వహించేటట్లుగా తెలియజేసినారు'ఈ సర్వే లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు

## మిర్యాలగూడలో అక్రమ చిట్ ఫండ్, వడ్డీ వ్యాపారం ముఠా అరెస్టు




**మిర్యాలగూడ, ప్రభాత సూర్య :** మిర్యాలగూడ పట్టణంలో ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా అక్రమంగా చిట్ ఫండ్, వడ్డీ వ్యాపారం చేసి ప్రజల సొమ్మును మోసం చేసిన నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ విషయాన్ని టూ టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ జెట్టి సోమనర్సయ్య విలేకరుల సమావేశంలో వెల్లడించారు. దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామానికి చెందిన కటకం సైదిరెడ్డి మిర్యాలగూడ శాంతినగర్‌లో నివాసముంటూ, శాంతినగర్, సంతోష్ నగర్, రెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో చిట్ ఫండ్ సభ్యులుగా ప్రజలను చేర్చుకున్నాడు. లక్ష నుండి ఐదు లక్షల వరకు చిట్టీలలో డబ్బులు వసూలు చేసి, ఆ మొత్తాలతో బియ్యం వ్యాపారం, వడ్డీ వ్యాపారం చేస్తూ, తరువాత ఆ మొత్తాలను తిరిగి బాధితులకు ఇవ్వకుండా దాటేసినట్టు తెలుస్తోంది. కటకం సైదిరెడ్డితో పాటు కటకం వెంకట్ రెడ్డి, మామిళ్ల వెంకన్న, గుణగంటి జానయ్యలు కలిసి సుమారు కోటి రూపాయల వరకు ప్రజలను మోసం చేసినట్టు పోలీసులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, స్థానిక శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్ వెనుక అనుమానాస్పదంగా తిరుగుతూ ఉన్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. తరువాత వారిని కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసును వేగంగా పరిష్కరించిన పోలీసులను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు అభినందించారు. సమావేశంలో ఎస్ఐలు బి.రాంబాబు, హరీష్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

# అందుకే చాలా ఆఫర్స్ వదులుకున్నాను



‘తమ్ముడు’లో తాను పవన్ కల్యాణ్ అభిమానినని.. తన పాత్రకు మహిళా ప్రేక్షకులంతా ఫిదా అవుతారంటున్నారు నటి సప్తమి గౌడ నితిన్ ప్రధానపాత్రలో శ్రీరామ్ వేణు దర్శకత్వంలో తెరకెక్కిన ‘తమ్ముడు’ జులై 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో ఆమె ఓ కీలకపాత్రలో కనిపించనున్నారు. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సప్తమి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇందులో తాను రత్న అనే పాత్రలో కనిపించనున్నట్లు చెప్పారు. ‘తమ్ముడు’ గురించి సప్తమి చెప్పిన విశేషాలు తన మాటల్లోనే.. ‘కాంతార’ సినిమా తర్వాత దర్శకుడు శ్రీరామ్ వేణు దగ్గర నుంచి “తమ్ముడు” కోసం కాల్ వచ్చింది. హైదరాబాద్ వచ్చి లుక్ టెస్ట్ ఇచ్చాను. అది ఓకే అయ్యాక.. డైలాగ్ వెర్షన్ చెప్పారు. హార్స్ రైడింగ్ నేర్చుకోమన్నారు. అరకులో షూటింగ్ చేశారు. నితిన్ భుజానికి గాయం కావడంతో షూటింగ్ కొంత ఆలస్యమైంది. ఈ సినిమాలో వర్క్ చేయడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. కొండలు, గుట్టల్లో హార్స్ రైడింగ్ చేయాల్సి వచ్చింది. రోజూ మూడు, నాలుగు గంటలు హార్స్ రైడింగ్ చేయడంతో ఇబ్బందిపడ్డాను. కానీ ఆ సన్నివేశాలన్నీ బాగా వచ్చాయనే సంతృప్తి ఎంతో ఆనందాన్నిచ్చింది. అంబరగొడుగు అనే ఊర్లో ఉండే రత్న అనే అమ్మాయి పాత్రనాది. తను పవన్ కల్యాణ్ అభిమాని. నా క్యారెక్టర్‌కు ఒక భిన్నమైన లవ్ స్టోరీ కూడా ఉంటుంది. ‘కాంతార’ లుక్‌లా ఉన్నా.. క్యారెక్టర్ మాత్రం డిఫరెంట్‌గా ఉంటుంది. “తమ్ముడు” సీరియస్ సబ్జెక్ట్.. ఇందులో నా క్యారెక్టర్ ద్వారా ఫన్ క్రియేట్ అవుతుంది. లయ, నితిన్ అంబరగొడుగు వచ్చినప్పుడు వారి జర్నీలో రత్న ఎలా భాగమైంది అనేది ఆసక్తికరంగా ఉంటుంది. వీళ్లిద్దరూ ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ ఉంటారు. రత్న రేడియో జాకీ కాదు. ఈ సినిమా రిలీజ్ అయ్యేలోగా పవన్ కల్యాణ్ నటించిన ‘తమ్ముడు’ కచ్చితంగా చూస్తాను. “తమ్ముడు” సినిమా నటిగా నాకు మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నా. ఈ చిత్రంలో నాది నిడివి ఎక్కువ ఉన్న పాత్ర కాదు.. కానీ ప్రభావవంతమైన పాత్ర. దాన్ని రాసేటప్పుడు బాగా ఎంజాయ్ చేసినట్లు డైరెక్టర్ చెప్పారు. ఈ సినిమాకు ఫస్ట్ సెలెక్ట్ అయిన ఆర్టిస్ట్ నేనే. “తమ్ముడు”లో నాతో పాటు లయ, దిత్య, వర్ష, స్వసిక.. అందరివీ కీలకమైన పాత్రలే. డిఫరెంట్‌గా, పవర్ ఫుల్‌గా ఉంటాయి. లయ గారు స్ట్రిక్ట్ ఆఫీసర్‌గా కనిపిస్తారు. నేను, వర్ష ఫైట్ సీక్వెన్స్‌లోనూ నటించాం. సినిమాల్లో హీరోతో డ్యాన్స్ వేసే హీరోయిన్ క్యారెక్టర్స్ చూస్తుంటాం. కానీ ఇందులో ఫైట్ చేసే హీరోయిన్స్‌ను చూస్తారు. మహిళా పాత్రలను ఇంత బలంగా తెరకెక్కించినందుకు మహిళా ప్రేక్షకులు చాలా హ్యాపీగా ఫీలవుతారు. ఈ మూవీలో నితిన్‌తో నాకు లవ్ ట్రాక్ ఉంటుంది. మూవీలో రత్న, నితిన్ క్యారెక్టర్ కలవాలని ప్రేక్షకులు కోరుకుంటారు. దిల్ రాజు బ్యానర్‌లో చేయడం ఎంతో ఆనందంగా ఉంది. డైరెక్టర్ శ్రీరామ్ వేణు ఈ మూవీ కోసం ఎంతో కష్టపడ్డారు. మంచి అవుట్‌పుట్ కోసం టీమ్ ఎంతో శ్రమించింది. ఈ సినిమాను థియేటర్‌లో చూస్తేనే బాగా ఎంజాయ్ చేయగలరు. నాకు కమర్షియల్ మూవీస్ చేయడం ఇష్టం. “తమ్ముడు” ఆ తరహా సినిమానే. ‘పుష్ప’లో రష్మిక చేసిన పాత్ర నాకు చాలా నచ్చింది. అలాంటి ఆఫర్స్ వస్తే చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. ‘కాంతార’ సక్సెస్ తర్వాత నాకు అదే తరహా పాత్రలు వచ్చాయి. అందుకే చాలా మూవీస్ వదులుకున్నాను. ఎక్కువ చిత్రాల్లో మీకు నేను కనిపించకపోవడానికి కారణమదే. డిఫరెంట్ రోల్స్ వస్తే తప్పకుండా చేస్తా. ప్రస్తుతం తెలుగులో మరో రెండు చిత్రాలతో పాటు తమిళంలో, కన్నడలో మూవీస్ చేస్తున్నా. వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తా. భాషతో సంబంధం లేకుండా అన్ని చిత్రాల్లో నటించాలని కోరుకుంటున్నా.

# తమ్ముడు మీదే వీళ్లందరి ఆశలు



ఇంకో మూడు రోజుల్లో విడుదల కాబోతున్న తమ్ముడు మీద నిర్మాత దిల్ రాజు, దర్శకుడు వేణు శ్రీరామ్ సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నారనే విషయం నిన్న ఈవెంట్ లో అర్థమైపోయింది. ముందు రోజే ప్రీమియర్లు వేయడం రిస్కని తెలిసినా దానికి సిద్ధపడటం చూస్తే నమ్మకం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమా సక్సెస్ మీద ఒకరిద్దరు కాదు ఎందరో ఆశలు పెట్టుకున్నారు. ముందుగా చెప్పుకోవాల్సింది నితిన్ గురించే. గత కొన్నేళ్లుగా వరస ఫ్లాపులతో బాగా లోగా ఉన్న తనకు అర్జెంట్ గా బ్లాక్ బస్టర్ పడాలి. ఖైదీ తరహాలో కనిపిస్తున్న తమ్ముడు కంటెంట్ కనక మాస్ కి కనెక్ట్ అయితే బాక్సాఫీస్ వసూళ్లు క్యూ కట్టేస్తాయి. కాంతార ఫేమ్ సప్తమి గౌడ తమ్ముడుతోనే టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. ఇది సక్సెస్ అయితే మరిన్ని అవకాశాలు తలుపు తడతాయి. చాలా గ్యాప్ తీసుకున్న సీనియర్ హీరోయిన్ లయ ఇందులో అక్కగా చాలా ప్రాధాన్యం ఉన్న పాత్ర చేశారు. లేడీ క్యారెక్టర్ ఆర్టిస్టులకు మంచి డిమాండ్ ఉన్న టైంలో ఈవిడకు బ్రేక్ దొరికితే హైదరాబాద్ లోనే సెటిల్ కావచ్చు. టాలెంట్ ఉన్నా పెద్ద ఛాన్సులు దూరంగా ఉన్న వర్ష బొల్లమకు సైతం తమ్ముడు విజయం కీలకం. విరూపాక్ష తర్వాత మళ్ళీ ఆ స్థాయి మేజిక్ చూపించలేకపోయిన సంగీత దర్శకుడు అజనీష్ లోకనాథ్ తమ్ముడుతో హిట్టు కొడితే స్టార్ హీరోల పిలుపులు అందుకోవచ్చు. పవన్ కళ్యాణ్ లాంటి పెద్ద స్టార్ తో వకీల్ సాబ్ చేశాక వేణు శ్రీరామ్ కు టయర్ 1 హీరోల నుంచి పిలుపు రాలేదు. అందుకే తమ్మడు మీద కసితో పని చేశారు. సెంటిమెంట్, ఎమోషన్ కి యాక్షన్ జోడించి పెద్ద ప్రయోగమే చేశారు. సంక్రాంతికి వస్తున్నాం సక్సెస్ స్ట్రీక్ ని తమ్ముడు కొనసాగిస్తుందని దిల్ రాజు భరోసాగా చెబుతున్నారు. మరి ఇందరి ఆశలు మోస్తున్న తమ్ముడుకి శకునాలు బాగున్నాయి. కుబేర ఫైనల్ రన్ వైపు వెళ్తోంది. కన్నప్ప వండర్స్ చేయడం కష్టమే. సో ఈ గ్యాప్ ని వాడుకోవడానికి నితిన్ కిదే గోల్డెన్ ఛాన్స్. పాజిటివ్ టాక్ రావడం ఆలస్యం కనీసం రెండు వారాల పాటు సాలిడ్ కలెక్షన్ల రాబట్టొచ్చు.



# డకాయిట్ నుంచి శృతి హాసన్ అవుట్.. అదేం లేదన్న అడివి శేష్!

టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ నటిస్తోన్న తాజా డగాయిట్. క్షణం, గూఢచారితో సహా పలు తెలుగు సినిమాలకు కెమెరామెన్‌గా పనిచేసిన షానీల్ డియో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌లో సుప్రియ యార్లగడ్డ తెలుగు, హిందీ భాషల్లో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో అడివి శేష్ సరసన హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్ నటిస్తోంది. ఇద్దరు మాజీ ప్రేమికుల కథగా డకాయిట్‌ను తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించిన ఫైర్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. అయితే మొదట ఈ సినిమాలో హీరోయిన్‌గా శృతిహాసన్‌ను ఎంపిక చేశారు. కానీ ఆ తర్వాత ఊహించని విధంగా ఆమె ఈ మూవీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించింది. అయితే ఆమె తప్పుకోవడానికి గల కారణాలు మాత్రం వెల్లడించలేదు. ఆ తర్వాత ఈ సినిమాలో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్‌ను ఎంచుకున్నారు. తాజాగా శృతి హాసన్ మూవీ తప్పుకోవడంపై అడివి శేష్ స్పందించారు. శృతిహాసన్‌తో తనకు విభేదాలు తలెత్తాయని వచ్చిన రూమర్స్‌పై క్లారిటీ ఇచ్చారు. డకాయిట్ నుంచి శృతిహాసన్ తప్పుకోవడంపై ఎలాంటి వివాదం లేదని అడివి శేష్ అన్నారు. మా ఇద్దరి మధ్య విభేదాల వల్లే తాను తప్పుకుందని వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదన్నారు. ఇక్కడ ప్రధానంగా వర్కింగ్ స్టైల్ కుదరక పోవడం వల్లే తాను తప్పుకుందని తెలిపారు. అంతేకాకుండా శృతిహాసన్ కూలీ మూవీతో బిజీగా ఉన్నారని శేష్ తెలిపారు. అడివి శేష్ మాట్లాడుతూ..’కూలీతో ఆమె బిజీగా ఉన్నారు. సినిమా చేయడానికి నాకు చాలా టైమ్ పడుతుంది. ఆ ప్రాసెస్‌లో నాకు సింక్ అవ్వాలి. అంతే తప్ప ఇందులో ఎలాంటి వివాదం లేదు. మృణాల్ స్క్రిప్ట్ వినగానే ఓకే చెప్పారు. పది గంటలకు కథ చెప్పగానే.. మధ్యాహ్నం ఒంటిగంటకే ఓకే చేసింది. ప్రస్తుతం ఈ సినిమా అరవై శాతం పూర్తయింది’ అని పంచుకున్నారు. కాగా.. డకాయిట్ మూవీని తెలుగు, హిందీలో ఒకేసారి తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# గేమ్ చేంజర్ డ్యామేజ్ ముందే తెలిసిపోయింది



ఆర్ఆర్ఆర్ తర్వాత రామ్ చరణ్ హీరోగా నటించే సినిమా.. పైగా తమిళ లెజెండరీ డైరెక్టర్ శంకర్, టాలీవుడ్ అగ్ర నిర్మాతల్లో ఒకరైన దిల్ రాజుతో కాంబినేషన్.. ఇలా గేమ్ చేంజర్ సినిమా అనౌన్స్ అయినపుడు మెగా అభిమానుల ఉత్సాహం అంతా ఇంతా కాదు. కానీ ఈ సినిమా రిలీజయ్యే సమయానికి ఆ ఉత్సాహం అంతా నీరుగారిపోయింది. సినిమా విపరీతంగా ఆలస్యం అయింది. పైగా టీజర్, ట్రైలర్ ఎగ్జైటింగ్‌గా అనిపించలేదు. దీనికి తోడు తొలి రోజు బ్యాడ్ టాక్ రావడంతో సినిమా దారుణమైన ఫలితాన్ని అందుకుంది. దిల్ రాజును ఈ సినిమా కొట్టిన దెబ్బ అలాంటిలాంటిది కాదు. ఆయన కెరీర్లోనే అత్యధిక నష్టాలు తెచ్చిపెట్టిన సినిమా ఇది. ఆ నష్టం రూ.100 కోట్ల పైమాటే అన్నది అంచనా. ఐతే ఈ సినిమా తనను ఆర్థికంగా పెద్ద దెబ్బ కొట్టబోతున్న విషయం రిలీజ్‌కు ముందే తనకు అర్థం అయిపోయిందని రాజు చెప్పాడు. కానీ సంక్రాంతికి వస్తున్నాం సినిమా మీద చాలా నమ్మకం ఉండడంతో తాను రికవర్ అవుతాననే ధీమా కూడా అదే స్థాయిలో వచ్చిందని రాజు చెప్పాడు. గేమ్ చేంజర్ తొలి రోజు పరిస్థితి చూడగానే అదెంత డ్యామేజ్ చేస్తుందన్న దానిపై తనకు అంచనా వచ్చిందని రాజు తెలిపాడు. ఇంకో మూడు రోజుల్లో సంక్రాంతికి వస్తున్నాం మ్యాజిక్ చేస్తుందనే నమ్మకంతో ఉన్నానని.. అనుకున్నట్లే ఆ సినిమా తనతో పాటు డిస్ట్రిబ్యూటర్లను, మొత్తంగా ఇండస్ట్రీని సేవ్ చేసిందని రాజు చెప్పాడు. గేమ్ చేంజర్‌తో పాటు తన సంస్థ సినిమానే అయిన సంక్రాంతికి వస్తున్నాంను ఈ సంక్రాంతికి రిలీజ్ చేయడానికి చిరంజీవి, రామ్ చరణ్ పెద్ద మనసుతో ఒప్పుకున్నారని రాజు వ్యాఖ్యానించాడు. గేమ్ చేంజర్ నష్టం వంద కోట్లు ఉండొచ్చా అంటే దాదాపు ఔనన్నట్లే మాట్లాడారు రాజు. సంక్రాంతికి వస్తున్నాం నుంచి వచ్చిన లాభాలను తానేమీ తీసుకోలేదని.. గేమ్ చేంజర్ వల్ల నష్టపోయిన తన డిస్ట్రిబ్యూటర్లకే పంచానని.. మొత్తం ఓవర్ ఫ్లోస్ అన్నీ వాళ్లకే వెళ్లాయని.. అందువల్ల వాళ్లు, ఇండస్ట్రీ సేవ్ అయిందని రాజు పేర్కొన్నాడు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.